# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 48, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం - 15- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు

**అమాంతం పెరిగిన ముడి చమురు ధరలు, భారత్‌పై ప్రభావమెంత?**




ఇరాన్ అణుకేంద్రాలపై ఇజ్రాయెల్ మెరుపుదాడులతో చమురు మార్కెట్లలో ప్రకంపనలు

ఐదు నెలల గరిష్ఠానికి చేరిన ముడిచమురు ధర.. బ్యారెల్ 78 డాలర్లు

## ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానాలకు డీజీసీఏ ఆదేశాలతో భద్రతా తనిఖీలు




ఎయిరిండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాలకు డీజీసీఏ భద్రతా తనిఖీలు

ఇప్పటికే 9 విమానాల తనిఖీ పూర్తి, మరో 24 విమానాలకు త్వరలో

కొన్ని తనిఖీలకు ఎక్కువ సమయం, దూరప్రాంత సర్వీసులపై ప్రభావం

ప్రయాణానికి ముందు విమాన స్టేటస్ చెక్ చేసుకోవాలని సూచన




## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు.. రేవంత్ రెడ్డి, కేంద్రంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

- బనకచర్ల మరో పోతిరెడ్డిపాడు అవుతుందని హరీశ్ రావు ఆందోళన
- బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ముందుకెళు తుంటే తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుందని విమర్శ
- రాష్ట్ర ప్రయోజనాల కంటే కేసులపైనే ప్రభుత్వానికి ధ్యాస అని ఆరోపణ
- నిధులు, నదుల విషయంలో తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని వ్యాఖ్య

★ఒకే కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం డబ్బులు..! ఇదో రికార్డు ..!

★ఏపీ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన తల్లికి వందనాన్ని తాజాగా అమలు

★ కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంత మందికీ తల్లికి వందనం




# తల్లికి వందనం

అమరావతి: ఏపీ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన తల్లికి వందనాన్ని తాజాగా అమలు చేసింది. ఏడాది లేటుగా అమలు చేస్తుందన్న విమర్శల్ని పక్కనబెడితే కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అంత మందికీ ఈ పథకం డబ్బులు ఇస్తామన్న హామీ మాత్రం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఓ అరుదైన రికార్డు ఘటనను తెలుగు దేశం పార్టీ తమ ఎక్స్ హ్యాండిల్ లో పోస్టు చేసింది. ఇప్పటికే విపక్ష వైసీపీ అధినేత వైఎస్ జగన్ నియోజకవర్గం పులివెందులలో సైతం తల్లికి వందనం అమలు చేస్తున్న తీరుపై పలు వీడియోలు పోస్ట్ చేస్తున్న టీడీపీ.. తాజాగా అన్నమయ్య జిల్లాల్లో ఒకే కుటుంబంలో ఏకంగా 12 మంది పిల్లలకు ఈ పథకం డబ్బులు పడ్డాయన్న సమాచారంతో పాటు వీడియోను సైతం పోస్టు చేసింది. ఉమ్మడి కుటుంబంలో ముగ్గురు తల్లులు ఉండటం వారికి మొత్తం 12 మంది పిల్లలు ఉండటంతో వారందరికీ ఈ పథకం లబ్ది చేకూరింది. అన్నమయ్య జిల్లా కలకడలో ఉమ్మడి కుటుంబంలో ఉన్న ముగ్గురు తల్లులకు, వారి 12 మంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు జమ అయ్యాయని టీడీపీ తమ హ్యాండిల్ లో వీడియో పోస్టు చేసింది. ఒకేసారి రూ.1.56 లక్షలు తమ అకౌంట్ లో పడటంతో, ఆ కుటుంబం, ఆ తల్లుల సంతోషానికి అవధులు లేవని తెలిపింది. ఇదే తరహాలో రాష్ట్రంలో పలు చోట్ల ఒకే కుటుంబాల్లో తల్లికి వందనం పథకం డబ్బులు తీసుకున్న వారి వీడియోల్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది. వీటికి మంచి స్పందన లభిస్తోంది.

## కేసీఆర్‌కు రెండో రోజూ ఏఐజీలో వైద్య పరీక్షలు

- మరోసారి ఏఐజీ ఆసుపత్రికి మాజీ సీఎం కేసీఆర్
- కొనసాగిన వైద్య పరీక్షలు
- శుక్రవారం కూడా గంటపాటు ఆసుపత్రిలోనే కేసీఆర్
- డాక్టర్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు



హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శనివారం వైద్య పరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రికి వెళ్లారు. సాధారణ ఆరోగ్య తనిఖీలలో మిగతా..2లో

# ఇలాగైతే కన్వీనర్ కోటాలోనూ విద్యార్థులు చేరరు!



## ఇంజినీరింగ్ ఫీజుల పెంపు ప్రతిపాదనలపై సీఎం తీవ్ర అసంతృప్తి

సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులకు స్పష్టీకరణ

హైదరాబాద్: ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రతిసారీ ఫీజులు పెరుగుతుండటంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తెలిసింది. ఇలా పెరుగుతూ పోతుంటే చివరికి కన్వీనర్ కోటా సీట్లలో చేరడానికి కూడా విద్యార్థులు వెనకడుగు వేస్తారని వ్యాఖ్యానించినట్లు సమాచారం. విద్యాశాఖ అధికారులతో వివిధ అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా రానున్న మూడేళ్ల(2025-26, 2026-27, 2027-28) కోసం ఇంజినీరింగ్ కళాశాలలకు కొత్త ఫీజుల ఖరారుపై రూపొందించిన నివేదికను అధికారులు సీఎంకు అందజేశారు. దాన్ని పరిశీలించిన తర్వాత... "ఫీజుల పెంపునకు ప్రాతిపదిక ఏమిటి? ప్రతిసారీ ఎందుకు పెంచుకుంటున్నారు? వారిచ్చే విద్యా నాణ్యత ఎంత? నిబంధనలు పాటిస్తున్నారా... లేదా? ఆలస్యమైనా పర్వాలేదు. మరింత లోతుగా, శాస్త్రీయంగా అధ్యయనం చేయండి" అని అధికారులను సీఎం ఆదేశించినట్లు సమాచారం. "గత ప్రభుత్వం 2016 విద్యా సంవత్సరంలో 40 విజిలెన్స్ బృందాలను కళాశాలలకు పంపి, రికార్డులను తనిఖీ చేయించింది. సంబంధిత నివేదికలు ఎక్కడున్నాయి? వాటిని అనుసరించి ఎలాంటి చర్యలు తీసుకున్నారు" అనే వివరాలపైనా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణపై అధికారులు ప్రస్తావించగా... ఇంజినీరింగ్ విద్య తరహాలోనే పాఠశాలల ఫీజుల నియంత్రణపై చట్టం చేద్దామని, సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించినట్లు తెలిసింది.

ఇక మిగిలింది... నెల రోజులే!

ప్రస్తుత విద్యా సంవత్సరం(2025-26)లో బీటెక్ సీట్ల భర్తీకి జులై మొదటి లేదంటే రెండో వారంలో కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. అప్పటికే ఫీజులను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయాల్సి ఉంది. సీఎం మరింత సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఇక నెలరోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ కొత్త ఫీజులను సకాలంలో ఖరారు చేయకపోవడంతో పాత వాటినే వసూలు చేశారు. కొత్తవి ఖరారయ్యాక వాటికి అనుగుణంగా అదనంగా వసూలు చేసుకునేలా నిబంధన విధించారు. ఈసారి కూడా అలాగే చేస్తారా? లేక ఈ సంవత్సరానికి వాయిదా వేస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం: పవన్ కల్యాణ్

కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం

దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం

ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి

లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం



అమరావతి: శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా మిగతా..2లో




## గాజాలో అలా జరుగుతుంటే.. మోదీ సర్కారు ఇలా ప్రవర్తిస్తే ఎలా?

గాజాలో పౌరుల రక్షణ-చట్టపరమైన, మానవతా బాధ్యతలకు కట్టుబడి ఉండాలి

గాజా వివాదంలో ఇరు పక్షాలను దగ్గరకు తీసుకురావడంపై ప్రయత్నాలు దృష్టి పెట్టాలి



## కొత్త మంత్రులకు చాంబర్లు కేటాయింపు ఇలా..

- సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ
- సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు
- శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయింపు
- కొత్త కార్యాలయాలు త్వరలో బీజీగా మారే సూచనలు



## ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం లతో భేటీ కానున్న టాలీవుడ్ ప్రముఖులు !

నేడు (జూన్ 15, ఆదివారం) సాయంత్రం 4 గంటలకు భేటీ




ఈ సమావేశానికి సినీ పరిశ్రమకు చెందిన 35 నుంచి 40 మంది ప్రముఖులు హాజరయ్యే అవకాశం

ముందు వారు మొదట రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలవనున్నారు

అనంతరం ఆయనతో కలిసి సీఎం చంద్రబాబు

## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- తొలుత సైప్రస్, తర్వాత కెనడా, చివరగా క్రొయేషియాలను సందర్శన
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి



ఢిల్లీ: దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో మిగతా..2లో




## ప్రపంచ టాప్-20 కుబేరుల జాబితాలో మనవాళ్లు

- తాజాగా ప్రపంచ కుబేరుల జాబితాను విడుదల చేసిన బ్లూమ్‌బర్గ్
- బ్లూమ్‌బర్గ్ ప్రపంచ కుబేరుల జాబితాలో 17, 20 స్థానాల్లో ముఖేశ్ అంబానీ, గౌతమ్ ఆదానీలు
- టాప్ 100లో ధనవంతుల్లో 9 మంది భారతీయ వ్యాపార దిగ్గజాలు




## రైతులను రౌడీలుగా చూపిస్తూ.. చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

- రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడా..?
- కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారు
- పర్యటనకు సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారు
- వెళ్తున్న మార్గంలో 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారితో రాళ్లు విసిరి గలాటా చేయించారు

## ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు

### అమాంతం పెరిగిన ముడి చమురు ధరలు, భారత్‌పై ప్రభావమెంత?

ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడంతో ముడి చమురు ధరలు అమాంతం పెరిగాయి. కీలకమైన పశ్చిమాసియా ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్న ఆందోళనలతో, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర శనివారం బ్యారెల్‌కు 6 డాలర్లకు పైగా పెరిగి, ఐదు నెలల గరిష్ఠ స్థాయి 78 డాలర్లకు చేరింది. ఇరాన్ కూడా టెల్ అవీవ్‌పై దాడులకు దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ పరిణామాల వల్ల ఇంధన వ్యయాలు పెరిగి, రవాణా ఖర్చులు కూడా అధికమవుతాయి. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న భయాలతో అమెరికా స్టాక్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. ఎస్-పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ విశ్లేషకుల ప్రకారం, ఈ దాడులు సమీప భవిష్యత్తులో చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దోహదపడినప్పటికీ, చమురు ఎగుమతులపై ప్రత్యక్ష ప్రభావం పడితే తప్ప ఈ ధరల ఒత్తిడి నిలకడగా ఉండకపోవచ్చు. "గతంలో ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పరం దాడులు చేసుకున్నప్పుడు కూడా ధరలు పెరిగాయి, కానీ పరిస్థితి అదుపులోకి వచ్చి, చమురు సరఫరాపై ప్రభావం లేదని తేలగానే తగ్గాయి" అని ఎస్-పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ స్వల్పకాలిక చమురు విశ్లేషణ విభాగం హెడ్ రిచర్డ్ జోస్విక్ ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. భారత్ నేరుగా ఇరాన్ నుంచి పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేసుకోకపోయినప్పటికీ, తన అవసరాల్లో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇరాన్, అరేబియా ద్వీపకల్పం మధ్య ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్, ప్రపంచ ఎల్ఎన్‌జి వాణిజ్యంలో దాదాపు 20 శాతం, గణనీయమైన ముడి చమురు ఎగుమతులకు కీలక మార్గం. ఈ మార్గంలో ఏదైనా అంతరాయం ఏర్పడితే, భారత్‌కు ప్రధాన సరఫరాదారులైన ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈల నుంచి చమురు రవాణాకు ఆటంకం కలగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది భారత ఎగుమతులపై కూడా సమయం, వ్యయాల పరంగా ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో ఈ కీలక మార్గాన్ని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించిన సందర్భాలున్నాయి. అయితే, ఒపెక్ ప్లస్ దేశాలు జూలైలో ఊహించిన దానికంటే అధిక ఉత్పత్తి పెంపును ప్రకటించడంతో, ప్రాథమికంగా చమురు మార్కెట్లు బాగానే సరఫరా అవుతున్నాయని, ఇరాన్ సరఫరా కోతలను కూడా సర్దుబాటు చేయవచ్చని ఎంకే గ్లోబల్ అనే ఆర్థిక సేవల సంస్థ నివేదిక పేర్కొంది. ప్రస్తుతానికి, మార్కెట్లు అప్రమత్తంగా ఉన్నాయి.

## ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానాలకు

## డీజీసీఏ ఆదేశాలతో భద్రతా తనిఖీలు

ఢిల్లీ: పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) జారీ చేసిన ఆదేశాల మేరకు తమ సంస్థకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాలకు ప్రత్యేక భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎయిరిండియా శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపట్టినట్లు సంస్థ పేర్కొంది. తమ ఫ్లీట్‌లోని బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో ఇప్పటికే తొమ్మిదింటికి భద్రతా తనిఖీలు పూర్తయ్యాయని వెల్లడించింది. మిగిలిన 24 డ్రీమ్‌లైనర్ విమానాలకు కూడా నిర్దేశిత గడువులోగా ఈ తనిఖీలను పూర్తి చేస్తామని సంస్థ స్పష్టం చేసింది. "డీజీసీఏ ఆదేశాలకు అనుగుణంగా వన్ టైమ్ భద్రతా తనిఖీలను కొనసాగిస్తున్నాం. బోయింగ్ 787 విమానాలు భారతదేశానికి తిరిగి వచ్చిన వెంటనే ఈ తనిఖీలు చేపడుతున్నాం" అని ఎయిరిండియా ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా వద్ద 26 బోయింగ్ 787-8 విమానాలు, 7 బోయింగ్ 787-9 విమానాలు సేవలు అందిస్తున్నాయి. ఈ విమానాలకు సంబంధించి వివిధ వ్యవస్థల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించాలని, ముఖ్యంగా విమానం టేకాఫ్ అంశానికి సంబంధించిన సాంకేతిక పరామితులను తనిఖీ చేయాలని డీజీసీఏ తన ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది.

ప్రయాణికులపై ప్రభావం, సూచనలు

కొన్ని విమానాలకు సంబంధించిన తనిఖీ ప్రక్రియకు ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉందని, దీనివల్ల ముఖ్యంగా సుదూర ప్రయాణ మార్గాల్లో నడిచే విమాన సర్వీసుల్లో కొంత ఆలస్యం జరగవచ్చని ఎయిరిండియా తెలిపింది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తామని హామీ ఇచ్చింది. "ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు తమ విమాన సర్వీసు స్టేటస్‌ను ఒకసారి తనిఖీ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని ఎయిరిండియా తమ ప్రకటనలో కోరింది.

## గాజాలో అలా జరుగుతుంటే..

## మోదీ సర్కారు ఇలా ప్రవర్తిస్తే ఎలా?

ఢిల్లీ: గాజాలో పౌరుల రక్షణ- చట్టపరమైన, మానవతా బాధ్యతలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చే ఐక్యరాజ్యసమితి తీర్మానానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం దూరంగా ఉండటంపై వయనాడ్ నుండి కాంగ్రెస్ ఎంపీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా శనివారం తీవ్రంగా విమర్శించారు. గాజా వివాదంలో ఇరు పక్షాలను దగ్గరకు తీసుకురావడంపై ప్రయత్నాలు దృష్టి పెట్టాలని ఇజ్రాయెల్‌ను విమర్శిస్తూ జనరల్ అసెంబ్లీ తీర్మానానికి భారతదేశం మళ్ళీ దూరంగా ఉంది. గురువారం జరిగిన తీర్మానానికి దూరంగా ఉన్న 19 దేశాలలో భారతదేశం ఒకటి. 149 ఓట్లు, అమెరికాతో సహా 12 వ్యతిరేకంగా ఓటు వేశాయి. ఈ చర్యను "సిగ్గుచేటు మరియు నిరాశపరిచేది" అని ప్రియాంక ఎక్స్‌లో పోస్ట్ చేశారు 60వేల మంది, ఎక్కువగా మహిళలు, పిల్లలు, ఇప్పటికే చంపబడ్డారు. మొత్తం జనాభా పరిమితం చేయబడి ఆకలితో చనిపోతున్నారు, ఈ నేపథ్యంలో భారతదేశం గైర్హాజరు కావడాన్ని ఆమె విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దేశం దీర్ఘకాల నైతిక దిక్సూచిని విడిచిపెట్టిందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. ఒక దేశాన్ని మొత్తంగా నాశనం చేస్తుంటే మనం మౌనంగా నిలబడటమే కాకుండా, ఇరాన్‌పై దాడి చేసి, దాని సార్వభౌమత్వాన్ని, అన్ని అంతర్జాతీయ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ సైలెంట్‌గా వుండటం ఏంటని ప్రశ్నించారు. న్యాయం, అహింస మరియు రాజ్యాంగ సూత్రాల విలువలపై స్థాపించబడిన భారతదేశం, అటువంటి క్షణంలో ఎలా ఉదాసీనంగా ఉండగలదని ప్రియాంక ప్రశ్నించారు.

## కొత్త మంత్రులకు చాంబర్లు కేటాయింపు ఇలా..

హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో తమ తనఖా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28 నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్ల కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

## ప్రపంచ టాప్-20 కుబేరుల జాబితాలో మనవాళ్లు

ఢిల్లీ: ప్రపంచ కుబేరుల జాబితాలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ మరోసారి సత్తా చాటారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాలో టాప్ 20లో ముఖేష్ అంబానీ, ఆదానీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ గౌతమ్ ఆదానీలు స్థానాలు దక్కించుకోగా, టాప్ 100లో తొమ్మిది మంది భారతీయ వ్యాపార దిగ్గజాలు చోటు దక్కించుకున్నారు. ప్రతి ఏటా బ్లూమ్‌బర్గ్ ప్రపంచ కుబేరుల జాబితాను విడుదల చేస్తుంది. ఈ క్రమంలో ఈ ఏడాది బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ జాబితాను తాజాగా విడుదల చేసింది. బ్లూమ్‌బర్గ్ ఇండెక్స్ 500 అత్యంత ధనవంతుల జాబితాలో భారతదేశం నుంచి ముఖేష్ అంబానీ (17వ స్థానం), గౌతమ్ ఆదానీ (20), శివనాడార్ (41), షాపూర్ మిస్త్రీ (52), సావిత్రి జిందాల్ (59), అజీమ్ ప్రేమ్ జీ (69), సునీల్ మిట్టల్ (73), దిలీప్ సంఘ్వీ (79), లక్ష్మీ మిట్టల్ (86వ స్థానం)లు వంద స్థానాల్లోపు ఉన్నారు.

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం

## దురదృష్టకరం: పవన్ కల్యాణ్



అమరావతి: శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. "ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి

# విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ



జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది.

సైప్రస్ పర్యటన

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు.

కెనడాలో జీ-7 సదస్సు

ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ-7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ-7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)-ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

### చారిత్రక క్రొయేషియా పర్యటన

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్-క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు.. రేవంత్ రెడ్డి, కేంద్రంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు




హైదరాబాద్: కృష్ణా నదీ జలాలను అక్రమంగా తరలించుకుపోవడానికి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఏ విధంగా ఉపయోగపడిందో, అదే విధంగా గోదావరి జలాలను తరలించుకోవడానికి బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చురుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని హరీశ్ రావు విమర్శించారు. ఈ నెలాఖరు నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం ఉత్తుత్తి మాటలతో కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి కూడా ముందుకు రావడం లేదని, కేటీఆర్‌పై ఎలా కేసులు పెట్టాలనే దానిపై ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో లేదని ఆయన అన్నారు.

కేంద్రం తీరుపై విమర్శలు

కేంద్ర ప్రభుత్వ వైఖరిని కూడా హరీశ్ రావు తప్పుపట్టారు. "గత రెండు కేంద్ర బడ్జెట్లను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద పారుతుంటే, తెలంగాణకు మాత్రం గుండు సున్నా దక్కింది. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే అన్నట్లుగా ఢిల్లీ పాలకుల తీరు ఉంది" అని ఆయన అన్నారు. నిధుల కేటాయింపుల్లో, నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని, రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చి మరీ సహకరిస్తోందని, తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం 2008లో చంద్రబాబు పోరాటం చేశారని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఏకంగా 200 టీఎంసీల నీటితో ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంతటి పోరాటం చేయాలో ఆలోచించాలని హరీశ్ రావు అన్నారు. తమకు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి-బనకచర్లను అడ్డుకోండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. మీరు ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీనే పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం లతో భేటీ కానున్న టాలీవుడ్ ప్రముఖులు !

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు నేడు (జూన్ 15, ఆదివారం) సాయంత్రం 4 గంటలకు భేటీ కానున్నారు. ఈ సమావేశానికి సినీ పరిశ్రమకు చెందిన 35 నుంచి 40 మంది ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది. సమావేశానికి ముందు వారు మొదట రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కలవనున్నారు. అనంతరం ఆయనతో కలిసి సీఎం చంద్రబాబు నివాసానికి వెళ్లి చర్చల్లో పాల్గొననున్నారు. ఈ భేటీలో ఏపీ చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు రానున్నట్టు తెలిస్తోంది. గత కొంతకాలంగా సినీ ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య పర్సంటేజీ వ్యవహారంపై చర్చలు నడుస్తున్నాయి. అద్దెల రూపంలో మూవీలను ప్రదర్శించడం సాధ్యం కావడం లేదని ఎగ్జిబిటర్లు అంటుంటే.. పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు చెబుతున్నారు. ఈ క్రమంలోనే సినిమా థియేటర్ల బంద్ కు పిలుపునివ్వడం.. ఆ తర్వాత బంద్ నిర్ణయాన్ని వాయిదా వేయడం జరిగాయి. థియేటర్‌ల బంద్ అంశంపై పవన్ కళ్యాణ్ ఇప్పటికే తీవ్రంగా స్పందించారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా సీఎం చంద్రబాబుని కలిశారా?" అని సినీ ప్రముఖులను ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే పవన్ సినిమాకి కావాలనే అడ్డంకులు సృష్టించడం కోసం ఆ నలుగురు అలా ప్లాన్ చేశారని కూడా టాలీవుడ్ లో గుసగుసలు వినిపించాయి. పలువురు నిర్మాతలు సైతం ఆ నలుగురం మేము కాదంటూ ఓపెన్ గానే స్టేట్ మెంట్స్ ఇచ్చారు. తర్వాత ముఖ్యంగా థియేటర్‌ల పరిస్థితి, మౌలిక సదుపాయాలపై ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాల మేరకు అధికారులు పలు థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. ఈ పరిస్థితుల్లోనే ఏపీలో చిత్ర పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య సహకారం పెంపొందించేందుకు ఈ సమావేశం కీలకం కానుంది. సీఎం సూచన మేరకు మంత్రి కందుల దుర్గేష్ సినీ ప్రముఖులకు ఆహ్వానం పంపారు. సమావేశం అనంతరం ఆయన ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఇక ఈ సమావేశానికి హాజరయ్యే వారిలో దర్శకులు బోయపాటి శ్రీనివాస్, త్రివిక్రమ్ శ్రీనివాస్, ఎస్.ఎస్. రాజమౌళి, నాగ అశ్విన్‌లు ఉంటారని సమాచారం. అలానే నిర్మాతల్లో అశ్వినీదత్, దిల్‌రాజు, అల్లు అరవింద్, డివివి దానయ్య, కేవీ రామారావు హాజరు కానున్నారు. నటుల్లో నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి వెంకటేశ్, మంచు మనోజ్, ఆర్.నారాయణమూర్తి, సీనియర్ నటుడు సుమన్, నేచురల్ స్టార్ నాని ఉంటారని భావిస్తున్నారు. అలానే ఇంకా పలువురు ప్రముఖులు సమావేశంలో పాల్గొననున్నట్టు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వీరిలో పలువురు సినిమా థియేటర్ వ్యాపారంలోనూ ఉన్న కారణంగా, థియేటర్ సమస్యలపై చర్చలు మరింత బలంగా జరిగే అవకాశం ఉందని అంటున్నారు.

## కేసీఆర్‌కు రెండో రోజూ ఏఐజీలో వైద్య పరీక్షలు

మొదటి పేజి తరువాయి

సాధారణ ఆరోగ్య తనిఖీలలో భాగంగా ఆయన వరుసగా రెండో రోజు ఆసుపత్రికి వెళ్లడం గమనార్హం. కేసీఆర్ నిన్న మధ్యాహ్నం కూడా ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏఐజీ ఆసుపత్రికి వెళ్ళిన విషయం తెలిసిందే. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు ఆసుపత్రికి వచ్చిన కేసీఆర్, దాదాపు గంటసేపు అక్కడే ఉన్నారు. ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్, ప్రఖ్యాత గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు డాక్టర్ నాగేశ్వరరెడ్డి పర్యవేక్షణలో కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. కేసీఆర్‌కు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారని సమాచారం.

## రైతులను రౌడీలుగా చూపిస్తూ..

## చంద్రబాబుపై వైఎస్ జగన్ ఫైర్

హైదరాబాద్: రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్న రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడి చేయించారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ ట్వీట్ చేశారు. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలోని పొదిలిలో రైతులను పరామర్శించి భరోసా చెప్పేందుకే తాను అక్కడికి వెళ్లానని జగన్ తెలిపారు. తన పర్యటనకు సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారని జగన్ తెలిపారు. అయితే, తాము వెళ్తున్న మార్గంలో 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారితో రాళ్ళు విసిరి గలాటా చేయించారని ఆరోపించారు. ఈ రాళ్ల దాడి వెనకున్న పన్నాగాన్ని అర్థం చేసుకున్న ప్రజలు, రైతులు అత్యంత సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. రాళ్ల దెబ్బలు తిన్న వైసీపీ కార్యకర్తలు, రైతులపైనే పోలీసు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది అంటూ జగన్ ట్వీట్ చేశారు. ఆ నలభై మంది టీడీపీ కార్యకర్తలపై అక్కడున్న 40 వేల మంది ప్రజలు తిరగబడి ఉంటే ఏం జరిగి ఉండేదని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలి, అన్యాయాన్ని సరిదిద్దాలని కోరితే తానేదో విషయాన్ని డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆరోపించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు... కేంద్రానికి తెలంగాణ మంత్రి లేఖ

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశం మరోమారు వివాదాస్పదమైంది. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లుతుందని, దీనిని తక్షణమే అడ్డుకోవాలని ఆయన ఆ లేఖలో కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు రాసిన లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన ఈ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు, గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డుతో పాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమిక సాధ్యాసాధ్యతల నివేదిక (పీఎఫ్ఆర్)కు కేంద్రం ఇంకా ఆమోదం తెలపకముందే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీపీఆర్ ఎలా అడుగుతుందని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ పీఎఫ్ఆర్‌ను తిరస్కరించాలని, డీపీఆర్ సమర్పించకుండా ఆంధ్రప్రదేశ్‌ను నిలువరించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి టెండర్లు పిలవకుండా ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా మంత్రి ఉత్తమ్ తన లేఖలో కేంద్రాన్ని కోరారు.

## నా తండ్రి ఇలాగే మరణించారు.. వారి బాధను అర్థం చేసుకోగలను

అమరావతి: "నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు. శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## గద్దర్ ఫౌండేషన్‌కు తెలంగాణ ప్రభుత్వం చేయూత..

## రూ.3 కోట్లు మంజూరు

### సీఎం రేవంత్ రెడ్డి నిధుల కేటాయింపునకు ఆమోదం



హైదరాబాద్: ప్రముఖ విప్లవ కవి, వాగ్గేయకారుడు, దివంగత గద్దర్ సేవలను గౌరవిస్తూ ఆయన ఆశయాలను సజీవంగా ఉంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గద్దర్ ఫౌండేషన్‌కు మూడు కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధుల కేటాయింపునకు ఇటీవలే ఆమోదముద్ర వేశారు. గద్దర్ భావజాలాన్ని పరిరక్షించడం, ఆయన ఆలోచనలు, సాంస్కృతిక ప్రభావంపై పరిశోధనలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ నిధులను గద్దర్ ఫౌండేషన్ చేపట్టే వివిధ కార్యక్రమాలకు వినియోగించనున్నారు. ముఖ్యంగా గద్దర్ స్ఫూర్తిని కొనసాగించే పరిశోధన కార్యక్రమాలు, ఆయన స్మారకార్థం చేపట్టే ప్రాజెక్టులు, గద్దర్ జయంతి వంటి కార్యక్రమాల నిర్వహణకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడనుంది. గద్దర్ రచించిన పాటలు, ఆయన చేసిన పోరాటాలు, అందించిన సృజనాత్మక సందేశాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయాలనేది ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ, అణగారిన వర్గాల హక్కుల కోసం గద్దర్ చేసిన నిరంతర పోరాటానికి గుర్తింపుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గద్దర్ తన జీవితాంతం కుల వివక్ష, సామాజిక అన్యాయాలపై తన గళాన్ని బలంగా వినిపించారు. తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక విభాగంలో ఆయన పోషించిన పాత్ర అత్యంత కీలకమైనది. తన పాటలు, ప్రసంగాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం రగిలించడంలో గద్దర్ ముందున్నారు. 2023 ఆగస్టులో ఆయన మరణం ఒక శకానికి ముగింపు పలికినప్పటికీ, గద్దర్ ఫౌండేషన్ ద్వారా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇప్పటికే హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో గద్దర్ స్మారక చిహ్నం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. గద్దర్ ఫౌండేషన్‌కు ఈ మూడు కోట్ల రూపాయల కేటాయింపు ద్వారా ఆయన ప్రబోధించిన సమానత్వం, న్యాయం, సాంస్కృతిక వైభవం వంటి విలువలను పరిరక్షించి, రాబోయే తరాలకు అందించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయంగా కనిపిస్తోంది.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక


## నేడు జడ్డంగిలో ఉచిత చంటి పిల్లలు వైద్య శిబిరం
### సర్పంచ్ కొంగర మురళీకృష్ణ



రాజవొమ్మంగి, జూన్ 14 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి జడ్పీ హైస్కూల్ మైదానంలో ఆదివారం ఉదయ కాంత్ చిల్డ్రన్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత చంటి పిల్లలు వైద్య శిబిరం కలదని జడ్డంగి పంచాయతీ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ ఓప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంటి పిల్లలు వైద్య నిపుణులతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని చంటి పిల్లల తల్లులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు వైద్య శిబిరం సమయం ఉదయం 9గం.ల నుంచి సాయంత్రం 4 గం.ల వరకు ఉంటుందని తెలిపారు

### మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సారూ..
## ఇచ్చిన హామీ నెరవేర్చండి: సిపిఐ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్:మక్తల్ ఎమ్మెల్యేగా డాక్టర్ వాకిటి శ్రీహరి గత సంవత్సరం అమరచింతలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని మంత్రిగా నైనా నెరవేర్చాలని అమరచింత పట్టణ సిపిఐ కార్యదర్శి ఏ. రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన సిపిఐ నాయకులతో కలిసి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం ఈ మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తానని వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నేటికీ అకాడమీ ఇయర్ ప్రారంభమైనా హామీని నెరవేర్చలేదని గుర్తు చేశారు. అమరచింత మండలంలోని 14 గ్రామాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు ఇతర జిల్లాలకు వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో బీడీ కార్మికులు, వ్యవసాయ, చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని ఆర్థిక స్తోమత లేక పై చదువులు మానేస్తున్నారని ఆరోపించారు. ఇటీవలే మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరికి సిపిఐ పార్టీ తరఫున అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ అకాడమిక్ ఇయర్ లోనే విద్యార్థులతో అడ్మిషన్లు తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, ఇజ్రాయిల్ పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో యోగాంధ్ర కార్యక్రమం




రాజవొమ్మంగి, జూన్ 14 జనం రిపోర్టర్:యోగాసనాలు వలన మనిషికి శారీరక మానసిక ఆధ్యాత్మిక ప్రశాంతతకు,శరీర దారుఢ్యంకు నిలయమని ఎంపిడిఓ ఎల్ యాదగిరి ఈశ్వరరావు అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో పలు శాఖల ప్రభుత్వ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం యోగాసనాలు వేయడం జరిగిందని తెలిపారు యోగా వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు ఈకార్యక్రమంలో పలు శాఖల ఉన్నతాధికారులు,సచివాలయం సిబ్బంది,స్థానిక ప్రజాప్రతినిధులు,పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## ఆల్కహాల్ నియంత్రణపై అవగాహన సదస్సు



రేపల్లె (జనం రిపోర్టర్)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కమ్యూనిటీ ఆల్కహాల్ అవేర్నెస్ మరియు రెస్పాన్స్ అవగాహన కార్యక్రమములో భాగంగా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, బాపట్ల వారు మరియు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శనివారం నిజాంపట్నం గ్రామంలో గల పంచాయతి ఆఫీస్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భముగా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, బాపట్ల బి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఆల్కహాల్ మరియు డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు అనునవి వ్యక్తులపై కాకుండా కుటుంబం పైన,సమాజం పైన తీవ్ర ప్రభావం చూపుతాయని అయన తెలిపారు. వాటిని సేవించడం వాళ్ళ కలిగే నష్టాలు మరియు తదుపరి పర్యవసానాల గురించి అయన వివరించారు.తదుపరి నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మార్టూరి శ్రీ రామ్ ప్రసాద్ గారు మాట్లాడుతూ ఆల్కహాల్ మరియు డ్రగ్స్ వంటి మాదక




ద్రవ్యాలు అనునవి చాల ప్రమాదకరమని, వాటిని నిలువరించే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అయన తెలిపారు." డ్రగ్స్ ను తరిమేద్దాం.. ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం" అని వారి చేత నినాదాలు చేయించారు.తదుపరి డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, బాపట్ల వారు మరియు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారిచే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వాటి వాడకం వల్ల కలిగే దుష్పరిణామల గురించి పూర్తి అవగాహనా కలిగి వుండి నేను నాతో పాతో పాటు ఎ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తానని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమ%శీ%లో నిజాంపట్నం మండల జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ,పంచాయతి ప్రెసిడెంట్ పోలేరమ్మ ,పంచాయతి సెక్రటరీ శ్రీనివాస రావు , వీఆర్వో ఆంజనేయులు , వివిధ గ్రామాల సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు మరియు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారుసమర్పించినవారు

## ప్రమాదవసాతూ డాక్టర్ కింద పడి వ్యక్తి మృతి



రేపల్లె (జనం రిపోర్టర్)రేపల్లె మండలం నల్లూరు నార్త్ గ్రామం లో నల్లూరి రమేష్ శనివారం తన ఇంటి వద్దు ట్రాక్టర్ ఇంజన్ మారామ్మతు చేస్తుండగా ట్రాక్టర్ స్టార్ట్ అయ్యి రమేష్ నీ బలంగా డికోట్టంతో ట్రాక్టర్ చక్రాల కింద పడిపోయి చనిపోయాడు అని సమాచారం... మృతుడు, నల్లూరి రమేష్ నాగేశ్వరావు. 42సం " లు పోలీస్ లు కేసు నమోదు చేసి ధర్యప్తు చేస్తున్నారు. ..ఇంకా పూర్తి వివరాలు తెలియలిసి ఉంది... అని పోలీసులు తెలియజేశారు

## నిబంధనలు లేకుండా
## కళ్లికవందనం పథకం అమలు చేయాలి

రేపల్లె జనం రిపోర్టర్:నిబంధనల పేరుతో "తల్లికి వందనం" కోతలు వద్దు - సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు శనివారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా 'తల్లికి వందనం' నగదును అర్హులైన విద్యార్థులందరికీ నిబంధనలు సడలించి తల్లుల ఖాతాల్లో జమ చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. అడ్డగోలు నిబంధనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో 2.5 లక్షలు, పట్టణాల్లో 3 లక్షల లోపు ఆదాయం ఉన్నుటుంబాలన్నింటికీ తల్లికి వందనం వర్తింపజేయాలని, ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికీ వేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని కోరుతున్నాము. స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. గత ప్రభుత్వం విధించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకుమించిన షరతులు పెట్టి లబ్దిదారులతోపాటు నగదును కూడా తగ్గించడం సరికాదు. రూ.15,000 వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2,000 మినహాయించారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి, ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే. ఇంత వరకు ఫీజురియంబర్స్‌మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయం. విద్యాహక్కు చట్టం కింద ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్‌మెంట్‌ల ఖాతాలకు చెల్లించడం ప్రభుత్వ విద్యను దెబ్బతీయడమే. గ్రామ వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికీ ఈ పథకం అమలు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తునారు

## జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో
## నర్సింగ పేట గ్రామంలో మంచినీటి బోరు




ఎటపాక జనం రిపోర్టర్:చింతూర ౹మండలంలోని ముకునూరు గ్రామపంచాయతీ పరిధిలో నర్సింగ పేట గ్రామంలో జెకె సీటి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ త్రాగునీటి బోరును ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. వేసవికాలం త్రాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో ఈ విషయాన్ని జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ కు తమ గ్రామంలో తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని విన్నవించారు. దానికి స్పందిస్తూ జమాల్ ఖాన్ వెంటనే రిగ్గును తెప్పించి డ్రిల్లింగ్ చేయించి అనంతరం బోర్ హ్యాండిల్ ను ఏర్పాటు చేశారు. అడిగిన వెంటనే తమ త్రాగునీటి సమస్యను పరిష్కరించిన జమాల్ ఖాన్ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సన్నాసిరావు, ఉప సర్పంచ్ దుర్గ, మాజీ టిడిపి మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, ఎస్ కే జానీ,గ్రామస్తులు రవ్వ భీమయ్య, బీరబోయిన సత్యనారాయణ, సోడే గంగయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలు నెరవేర్చాలి సిపిఎం




పొన్నూరు జోన్ 14 .జనం రిపోర్టర్:ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయాలని మండల సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. శనివారం పెదకాకాని గ్రామం సిపిఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సుందరయ్య ,స్వర్ణపురి,ఎస్టీ , ఎన్టీఆర్ ,వడ్డెర, జాన్ హార్స్ ఫర్ కాలనీల వాసులు ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని వారికి వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి బాబురావు , బురద గుంట సాంబయ్య, వెంకటరమణ ,తదితరులు పాల్గొన్నారు.

### ఖనిలో
## రూ.26 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులు.....
### పనులను పర్యవేక్షించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్.....




రామగుండం: జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 14. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం గోదావరిఖని పట్టణం చౌరస్తా ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రూ.27 కోట్ల విలువైన షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులను సింగరేణి సంస్థ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రాజెక్టు పురోగతిని వివరణగా అడిగి తెలుసుకోని పనుల నాణ్యత, నిర్మాణ వేగం, పారదర్శకతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గోదావరిఖని ప్రజలకు ఆధునిక వాణిజ్య సదుపాయాలు కల్పించడమే ఈ షాపింగ్ కాంప్లెక్స్ లక్ష్యం. ఇది ఒక వైపు నగర అభివృద్ధికి దోహదం చేస్తే, మరోవైపు స్థానిక యువతకు ఉపాది పనులను పొందే అవకాశాలు కూడా పెరుగుతాయి అని అన్నారు.ఇతర అభివృద్ధి పనులతో పాటు ఈ ప్రాజెక్టు కూడా నగర ముఖచిత్రాన్ని మార్చనున్నదని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. "ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం. సింగరేణి మరియు మున్సిపల్ అధికారులతో సమన్వయం కలిగిన విధంగా ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేయాలని ఆదేశించాను అని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యవేక్షన కార్యక్రమంలో సింగరేణి అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్థానిక కార్పొరేటర్లు, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధికారులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. పనుల ప్రగతిపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజల్లో ఈ ప్రాజెక్టుపై మంచి ఆసక్తి నెలకొంది. ఇది పూర్తయిన తర్వాత గోదావరిఖని ప్రాంతం వ్యాపారాభివృద్ధిలో ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.వీరి వెంట షాపింగ్ కాంప్లెక్స్ సంబంధిత అధికారులు, ఇంజనీర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజి కార్పొరేటర్లు వివిధ డివిజన్ల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## ఆలూరులో పూరిల్లు దగ్ధం..



పొన్నూరు జూన్ 14 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆలూరు గ్రామంలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పోకూరి బాబురావు కు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. శనివారం ఉదయం బాబురావు కుటుంబం పనులు నిమిత్తం బయటకు వెళ్లిన నేపథ్యంలో విద్యుత్ మీటర్ల వద్ద మంటలు చెలరేగి పూరింటికి అంటూకున్నట్లు తెలిపారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఆస్తి నష్టం అంచనా వివరాలు తెలియాల్సి ఉంది.గ్రామ కార్యదర్శి ఘటనపై బాబురావు ఫిర్యాదు చేశారు.

### ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా
### గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేసిన
## ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్.....




రామగుండం: జనం రిపోర్టర్:రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా రక్తదానం చేసి మానవతా విలువలకు గౌరవం చాటారు. తన ఉదాహరణతో యువతను రక్తదానానికి ప్రోత్సహిస్తూ మంచి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, సింగరేణి అధికారులు, స్థానిక యువత, గణనీయమైన సంఖ్యలో రక్తదాతలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ,"రక్తదానం ఒక ప్రాణదానం". ఇది చేసే వారు



నిజమైన హీరోలు, ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలి, దీనివల్ల ఎదుటి జీవితాన్ని రక్షించడమే కాకుండా, మన ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది" అని అన్నారు .ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వలు ఎప్పుడూ భద్రంగా ఉండేలా చూడాలని, అత్యవసర సమయంలో ఎటువంటి లోటు లేకుండా ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నది ఎమ్మెల్యే సూచన. ఆసుపత్రి వర్గాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు యువత రక్తదానం చేయడం విశేషం. రక్తదానం చేస్తూ యువతీయువకులు 'జీవితం కోసం బహుమానం రక్తదానం' అనే నినాదంతో ముందుకు రావడం గమనార్హం.అయితే, ఈ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం రామగుండం నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డాక్టర్స్, తదితరులున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు జూన్ 14. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పెదకాకాని గ్రామంలో మంచినీటి ట్యాంక్ ,పైపులైను నిర్మాణంనకు శనివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో రూ.1.25 కోట్లుతో జల జీవన్ మిషన్ నిధులతో వెంగళరావు నగర్, ఎన్టీఆర్ కాలనీ, స్వర్ణపురి కాలనీలకు కలిపి వెంగళరావు నగర్ నందు మంచినీటి ట్యాంక్ ,పైపులు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ , పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పాల్గొనినారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం - జనసేన - బీజేపీ పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, కార్యకర్తలు పాల్గొనినారు.

### బి పవర్ హౌస్ గుట్టపై కొలువైన పవిత్ర ధనుర్భాల
### రామాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించిన
## మనాలి ఠాకూర్, నీదిష్ ఠాకూర్...



రామగుండం జనం రిపోర్టర్: రామగుండం:జూన్ 14. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, శనివారం ఆయన సతీమణి మనాలి ఠాకూర్, వారి చిన్న కుమారుడు మాస్టర్ నీదిష్ ఠాకూర్ రామగుండం బి పవర్ హౌస్ గుట్టపై కొలువైన పవిత్ర ధనుర్భాల రామాంజనేయ స్వామి దేవస్థానాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, "రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కి భగవంతుడు ఎల్లవేళలా శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలని, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగాలని ప్రార్థిస్తున్నాం అని అన్నారు.అలాగే ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో, అభివృద్ధితో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారని తెలిపారు.

## సామాజిక సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గుర్తింపు....

### "దళిత సేవారత్న" అవార్డును అందుకున్న "దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు...

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం: జనం రిపోర్టర్: రామగుండం: జూన్ 14. పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు "దళితసేవా రత్న" అవార్డును - 2025 సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గం ప్రమీల - నగేష్ దంపతులు ప్రజాసేవలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, పేబ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి, ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ, కరోనా విపత్కర సమయంలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యం నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేసినందుకు, నిరుపేదలకు విద్యా , వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు, ఇతర సేవలతో , పౌర హక్కులు , మానవ హక్కులు అవినీతి-అక్రమాలు దోపిడీ నిర్మూలనకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, ఇటీవల తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు. రాష్ట్ర ప్రభుత్వం మంచి గుర్తింపునిచ్చిందన్నారు. అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ.. అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందని, సమాజసేవకు 24ఌ7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు. తాము చేసే సేవా కార్యక్రమాలకు వెన్నంటి ఉంటూ సహకరిస్తున్న సమతా సైనిక దళ్ , సమతా ఫౌండేషన్, నేతకాని సంఘం సభ్యులకు, ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నరసయ్యకు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తికి, ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్టార్ హెల్త్ రూ.10 లక్షల క్లెయిమ్ చెక్ అందజేత

### ప్రమాదంలో మరణించిన పాలసీదారుడి కుటుంబానికి స్టార్ హెల్త్ వారి ఆర్థిక భరోసా

### డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు వాడటం పెద్ద తప్పు

### మీ అజాగ్రత్తే మీ కుటుంబానికి తీరని లోటు కుమార్ గోపు, టెరిటరీ మేనేజర్



కరీంనగర్,జనం రిపోర్టర్: ప్రమాదవశాత్తు మృతి చెందిన తమ పాలసీదారుడి కుటుంబానికి స్టార్ హెల్త్ అండ్ అల్లైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్థిక భరోసా కల్పించింది. పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామానికి చెందిన గొల్లపల్లి రాంప్రసాద్ (24) ఇటీవల ప్రమాదంలో మరణించగా, ఆయన పాలసీకి నామినీగా ఉన్న తల్లి గొల్లపల్లి దేవేంద్రకు రూ.10 లక్షల క్లెయిమ్ చెక్కును అందజేశారు. శుక్రవారం కరీంనగర్‌లో స్టార్ హెల్త్ సీనియర్ ఏరియా మేనేజర్ కుమార్ గోపు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ కుమార్ గోపు మాట్లాడుతూ, "ప్రస్తుత రోజుల్లో డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లు వాడటం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి.మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా, ఇతరుల నిర్లక్ష్యం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది. కాబట్టి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, డ్రైవింగ్‌లో ఫోన్ వాడకాన్ని పూర్తిగా నివారించాలి. తద్వారా ప్రమాదాలను అరికట్టేందుకు సహకరించాలి," అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం ఏజెన్సీ మేనేజర్ మదను సాగర్, ఏజెంట్ జి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో బీమా ఒక రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, బాధిత కుటుంబానికి సహాయంగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ కుమార్ గోపు, సీనియర్ సేల్స్ మేనేజర్ భీమనాతిని నాగరాణి,భోగ శ్రీనివాస్, చొప్పరి మల్లయ్య, గుంటి సంపత్,కంపెనీ సిబ్బందితో పాటు గ్రామస్థులు, బాధిత కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బీజాపూర్ హైవే రోడ్డు కాదు యమపురికి రహదారి

### ప్రతిరోజు ప్రయాణం చేసే స్థానిక ఎమ్మెల్యేకు గుంతల రోడ్డు కనిపించడం లేదా?

### కే జి ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గరనిద్రపోతున్న ఆర్ అండ్ బి శాఖచోద్యం చూస్తున్న రాజకీయ నాయకులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ చేవెళ్ల జనం రిపోర్టర్: సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి కే జి ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర ప్రమాదకరంగా మారిన గుంతల మయంగా మారిన రోడ్డును పార్టీ నాయకులతో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న చేవెళ్ల పట్టణ కేంద్రంలోనీ కేజీర్ ఫంక్షన్ హాల్ దగ్గర గుంతల మయంగా మారిన రోడ్డు పరిస్థితి మాత్రం చాలా దారుణంగా ఉందని ప్రతినిత్యము ప్రజలు, రైతులు పండించే కూరగాయలు పూలు హైదరాబాద్ మార్కెట్ కు తరలించేందుకుఇదే రహదారి నుండి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం



చేస్తున్నారు వర్షాకాలం రాకముందే గుంతల మయంగా మారిపోయిందని రోజు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు చోద్యం చూస్తున్న రాజకీయ నాయకులు ప్రజల ప్రాణాలతో చలగాట మాడుతున్నారని గతంలో కొంతమంది యువకులు తమ సొంత డబ్బులతో మరమ్మత్తులు చేసిన వేయడం లేకుండా పోయిందని సుమారు 500 మీటర్ల మేర రోడ్డు పరిస్థితి చాలా అద్వానంగా ఉందని వాపోయారు ప్రతినిత్యము ఈ రోడ్డు పైనుండే స్థానిక ఎమ్మెల్యే ప్రయాణం చేస్తారు కానీ ఎమ్మెల్యేకు మాత్రం గుంతల మయంగా మారిన ప్రమాదకరంగా మారిన రోడ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే రోడ్డును బాగు చేయించకపోతే 500 మంది కర్షకులతో కార్మికులతో రైతులతో ప్రజాసంఘాల నాయకులతో పార్టీ శ్రేణులతో హైదరాబాద్ బీజాపూర్ హైవేను దిగ్బంధం చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం ప్రభలింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల లలిత పడమటి పెంటయ్య యాదగిరి పాల్గొన్నారు

## ఏఐటియుసి పోరాటాల ఫలితంగా సిబిఎస్ఈ పై దిగి వచ్చిన యాజమాన్యం...



రామగుండం:జనం రిపోర్టర్: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ ) విద్యా విధానంలో స్కూల్ ప్రారంభోత్సవంలో రాజకీయ నాయకుల జోక్యాన్ని, ప్రోటోకాల్ లేదని ఓపెనింగ్ ను వాయిదా వేయడాన్ని నిరసిస్తూ, సింగరేణి యాజమాన్యం చూపిస్తున్న అతి చొరవతో ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమ్ కావడం జరిగినది. మన గుర్తింపు సంఘము ఏఐటియుసి ఆధ్వర్యంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ ) ప్రవేశ పరీక్ష ల రిజల్ట్ లు వెంటనే పెట్టి రికమెండిసెన్స్ కు తావు లేకుండా అడ్మిషన్స్ చెయ్యాలనే ఏకైక డిమాండ్ తో, ఆర్ జి - 2 జి ఎం ఆఫీస్ ముందు 3 గంటలకు పెద్ద ఎత్తున ధర్నా చెయ్యడానికి నిర్ణయంచి, మన ఏరియాలోని ఓసీపీ 3 కృషిభవన్ , బేస్ వర్క్ షాప్, షావెల్, డ్రిల్స్,సిఎచ్ పి, వికెపి మైన్, ఏరియా వర్క్ షాప్ లలో కార్మిలను కలిసి అన్ని విషయాలు చెప్పి కార్మికులను సన్నద్ధం చేయగా, యాజమాన్యం దిగివచ్చి ఆర్ జి -2 జి ఎం బ్రాంచ్ నాయకులను పిలిపించి, డైరెక్టర్ తో మాట్లాడడం జరిగింది అని, ధర్నా వద్దని శనివారం సాయంత్రం లోపు రిజల్ట్ లు పెట్టించి, పారదర్శకంగా సోమవారం నుండి అడ్మిషన్స్ ప్రారంభిస్తామని చెప్పినమేరకు ధర్నాను విరమించుకోవడం జరిగిందని, కావున చెప్పిన విధంగా వెంటనే రిజల్ట్ లు పెట్టించి అడ్మిషన్స్ లు మొదలు పెట్టాలని కోరాడజం జరిగినది.కార్మికులు ఐక్యంగా వుంటే ఏదైనా సాధించవచ్చు అనేది దీని ద్వారా మరొక సారి రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్. ప్రకాష్ , బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవిందర్ , బ్రాంచ్ ఉపాధ్యక్షులు అన్నారావు, సహాయ కార్యదర్శులు శాంసన్, సాంబాశివరావు, ఆర్గనైసింగ్ సెక్రటరీ లు రవికుమార్, మహేందర్, సంపత్ పిట్ సెక్రటరీలు మహేందర్, రాజు, శంకర్, నారాయణ, కుమారస్వామి, సాగర్, నాయకులు రమేష్, క్రిష్ణ, సతీష్, విజయ్, రమేష్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టిపిసి లో నిర్వహించిన వారం రోజుల హిందీ వర్క్‌షాప్....




రామగుండంజనం రిపోర్టర్: రామగుండం ఎన్‌టిపిసి లో వారం రోజుల హిందీ వర్క్‌షాప్ నిర్వహించారు. ఉద్యోగుల కోసం ఎన్‌టిపిసి రామగుండం, తెలంగాణ వద్ద హిందీ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది, రాజ్‌భాషా (అధికారిక భాష) 50 సంవత్సరాల ప్రయాణంపై దృష్టి సారించి, రోజువారీ, అధికారిక సమాచార మార్పిడిలో హిందీ వాడకాన్ని ప్రోత్సహించింది. హిందీని రోజువారీ పని జీవితంలో చేర్చడానికి ఈ సెషన్ ఆచరణాత్మక మార్గాలను హైలైట్ చేసింది, ఉద్యోగులను వారి అధికారిక విధుల్లో హిందీని మరింత సమర్థవంతంగా ఉపయోగించడంలో సహాయపడే అనేక డిజిటల్ అనువర్తనాల వాడకాన్ని ప్రదర్శించింది. ఈ వర్క్‌షాప్ బిజోయ్




కుమార్ సిక్దార్ స్ఫూర్తినిచ్చే ప్రేరేపించే వ్యాఖ్యలతో ప్రారంభమైంది, ఉద్యోగులందరినీ హిందీని వారి రోజువారీ జీవితంలో అధికారిక సమాచార మార్పిడిలో మరింత చురుకుగా ఉపయోగించు కోవాలని కోరారు.ఈ హిందీ భాష కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికి, లోగో తయారీ, చిన్న వీడియో సృష్టి వంటి పోటీలు ప్రకటించబడ్డాయి.ఇలా కొనసాగుతున్న చొరవలో భాగంగా పాల్గొనేవారిని, వారి సృజనాత్మక ఎంట్రీలను సమర్పించడానికి ఆహ్వానించారు. పాల్గొనే వారందరికీ వారి అభ్యాసం, భాషతో నిర్వహించడానికి పుస్తకాలు పంపిణీ చేయబడ్డాయి. ప్రవీన్ కె. చౌదరి, డిజిఎం (హెచ్ఆర్), జితేంద్ర కుమార్, డిజిఎం (హెచ్ఆర్), అడిష్ కుమార్ పాండే, సీనియర్ మేనేజర్ (హెచ్ఆర్), ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను కార్పొరేట్ కమ్యూనికేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి రూపాలీ రంజన్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ రాజ్ భాషాను ప్రోత్సహించడానికి ఏన్టీపీసీ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుందని, సంస్థ అంతటా హిందీని ఏకీకృత భాషగా ఉపయోగించడాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు.

## రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కి రాష్ట్రస్థాయి అవార్డు




రేపల్లె (జనం రిపోర్టర్) ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా ఈరోజు గుంటూరు భారతీయ విద్యా భవన్ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అత్యధికంగా రక్తం సేకరించిన బ్లడ్ బ్యాంకులో ద్వితీయ స్థానం వచ్చిన రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య కు ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగినది .రేపల్లె రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ అభివృద్ధికి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కి అన్ని విధములుగా సహాయ సహకారాన్ని అందిస్తున్న మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కి రక్త సేకరణలో అన్ని రకాలుగా బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ కి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె తరుపున డాక్టర్ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాం. అలాగే రక్త సేకరణలో కృషిచేసిన సహకరించిన బాపట్ల జిల్లాలోని యువతకు , కాలేజీ విద్యార్థులకు కాలేజీలో ఫ్రెండ్స్వాళ్లకు %చీజజ%, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్లకు అభినందనలు తెలియజేస్తున్నాం. ఈ సంవత్సరంలో మంత్రివర్యులు సత్య ప్రసాద్ గారి కృషితో నాట్కో ఫార్మా వారి ఆర్థిక సహకారంతో రేపల్లె బ్లడ్ బ్యాంక్ ని కాంపోనెంట్స్ బ్లడ్ బ్యాంక్ కాంపోనెంట్స్ గా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని రకముల ప్రయత్నాలు జరుగుతున్నాయి అని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ఏపీ స్టేట్ చైర్మన్ శ్రీ యార్లగడ్డ దశరథ రామారావు గారు, కోశాధికారి పి రామచంద్ర రావు గారు రామచంద్ర రాజుగారు, శ్రీ వడ్లమాని రవి గారు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టిపిసి లో ఆరు రోజుల యోగా శిబిరం

### ప్రారంభించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత....



రామగుండం:జనం రిపోర్టర్: రామగుండం:జూన్ 14.రామగుండం ఎన్టిపీసి జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఆరు రోజుల యోగా శిబిరం ప్రారంభమైంది. ఆరు రోజుల యోగా శిబిరాన్ని జూన్ 14, 2025న. జ్యోతి ఫంక్షన్ హాల్‌లో చందన్ కుమార్ సమంతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి), నాయకత్వంలో ప్రారంభించారు. రాఖి సమంత, అధ్యక్షుడు, డిఎంఎస్. ఈ కార్యక్రమం జ్యోతి వెలిగించి సాంప్రదాయకంగా ప్రారంభించారు. ప్రారంభమైంది. జూన్ 21న. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించబడిన ఈ వారం రోజుల శిబిరం 2025 జూన్ 14 నుండి 20 వరకు షెడ్యూల్ చేయబడిందని, ఉద్యోగులందరు, వారి కుటుంబ



సభ్యులకు పాల్గొనాలని ఈ యోగా యొక్క సాధారణ అభ్యాసం ద్వారా సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహించడం లక్ష్యంగా ఎన్టిపిసి పెట్టుకుందని అన్నారు. తన ప్రారంభ ప్రసంగంలో, చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా యొక్క కీలక పాత్రను వివరించారు. ఇందులో పాల్గొనే వారందరినీ ఆరోగ్యకరమైన, మరింత సమతుల్య జీవితం కోసం యోగాను వారి దినచర్యలో చేర్చలని ప్రోత్సహించాడు. ఎ.విజయ కుమార్ యోగా ట్రైనర్‌గా సెషన్లకు నాయకత్వం వహిస్తున్నారు. ఈ శిబిరం జనరల్ మేనేజర్లు, డిపార్ట్మెంట్ హెడ్స్, డిఎంఎస్ సభ్యులు, ఉద్యోగులు, వారి కుటుంబాల నుండి ఉత్సాహంగా పాల్గొన్నారు. 100 మందికి పైగా వ్యక్తులు ఈ శిబిరంలో చేరారు, ఇది ఆరోగ్యం, ఆరోగ్యానికి పెరుగుతున్న అవగాహన, నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.

## జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సింగ పేట గ్రామంలో మంచినీటి బోరు




ఎటపాక జనం రిపోర్టర్:చింతూరుమండలంలోని ముకునూరు గ్రామపంచాయతీ పరిధిలో నర్సింగ పేట గ్రామంలో జెకె సీటి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ త్రాగునీటి బోరును ఏర్పాటు చేసి శనివారం ప్రారంభించారు. వేసవికాలం త్రాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్న క్రమంలో ఈ విషయాన్ని జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ కు తమ గ్రామంలో తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని విన్నవించారు. దానికి స్పందిస్తూ జమాల్ ఖాన్ వెంటనే రిగ్గును తెప్పించి డ్రిల్లింగ్ చేయించి అనంతరం బోర్ హ్యాండిల్ ను ఏర్పాటు చేశారు. అడిగిన వెంటనే తమ త్రాగునీటి సమస్యను పరిష్కరించిన జమాల్ ఖాన్ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సన్నాసిరావు, ఉప సర్పంచ్ దుర్గ, మాజీ టిడిపి మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, ఎస్ కే జానీ,గ్రామస్తులు రవ్వ భీమయ్య, బీరబోయిన సత్యనారాయణ, సోడే గంగయ్య పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు చట్టబద్ధహక్కులు కల్పించాలి....

### అశోక్ ఎస్ సి సి డబ్ల్యూ యు (ఐఎఫ్టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు....



రామగుండంజనం రిపోర్టర్:రామగుండం:జూన్ 14.శనివారం 8వ. కాలనీ ఆర్జీ - టు డివిజన్ పరిధిలో జిఎం ఆఫీస్ ఏరియా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో... జనరల్ బాడీ సమావేశం రామగుండం రీజన్ ఉపాధ్యక్షురాలు జే. నిర్మల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్, రామగుండం రీజన్ ఉపాధ్యక్షురాలు జే. నిర్మల, వి.రాజనర్సు, బండ పద్మ, పి. సమ్మక్క పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతనాలు పెంచాలని ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అందుకోసం గత పది సంవత్సరాలుగా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు గత ప్రభుత్వం పెంచలేదు, కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణిలో జీతాల పెంపుదల కోసం అనేక పోరాటాలు చేసిన అప్పటి తెలంగాణ ప్రభుత్వం కానీ, సింగరేణి యాజమాన్యం కానీ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే ప్రయత్నం చేయలేదు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనేక పోరాటాలు చేసిందన్నారు. గత 20 సంవత్సరాల క్రితం రోడ్ అండ్ బిల్లింగ్ జీవోలు అమలయ్యాయి ఆ జీవోల వేతనాలు ఇప్పుడు పెరుగుతున్న తరాలకు ఈ సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సరిపోవడం లేదన్నారు.రాష్ట్రంలోనే అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు 11వ. పిఆర్సి లో భాగంగా 30% పెంచడం జరిగింది, కానీ మన సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు పెంచలేదు, అలాగే 2013 సంవత్సరం నుండి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన హై పవర్ కమిటీ వేతనాలు వెంటనే అమలు చేయాలని, అనేక దఫాలుగా డిమాండ్ చేస్తున్నాం.11వ. జేబీసీసీఐ అగ్రిమెంట్ అయిన కోల్ ఇండియా వేతనాలు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే అమలు చేయాలని, అలాగే ఇప్పటికైనా ఈ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే ఇతర పరిశ్రమల లాగా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు జాతీయ పండుగ సెలవులు, లీవులు, అలవెన్సులు అమలు చేయాలని, ఖాళీగా ఉన్న కోటర్స్ ను కార్మికులకు వెంటనే ఇవ్వాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని, అందుకోసం అన్ని విభాగాలలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇతర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు కల్పించాలని, సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రభుత్వాన్ని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప, ప్రేమ్ కుమార్, గుండు పద్మ, ఓ.లక్ష్మి , కే.శారద, మల్లయ్య, జె.మల్లేష్, సిహెచ్.దుర్గేష్, వెంకటలక్ష్మి, శంకర్, రవీందర్, టీ. మొండి, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి....

### నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి....



రామగుండంజనం రిపోర్టర్: రామగుండం:జూన్ 14. వర్షాకాలంలో అంటువ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం సంజయ్ గాంధీ నగర్, సంతోష్ నగర్ ( 8 ఇంక్ లైన్ కాలనీ ) ,రామగుండం ప్రాంతాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , చెత్త బయట పడవేయకుండా ఇంటి ముందుకు వచ్చే మునిసిపల్ వాహనానికి అందించాలని, నిలువ ఉన్న నీటిని తొలగించుకోవాలని సూచించారు. ఈ



సందర్భంగా మునిసిపల్ సిబ్బంది దోమల పెరుగుదల నివారించడానికి రసాయనాల స్ప్రే, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి,కిరణ్, మెప్మా సి ఓ లు శ్వేత, శమంత, ,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, ఆర్ పి లు ,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## యోగ ఒక ఔ సదాలనిధి

### యోగా ప్రయోజనాల కోసం

### ఎంపీడీవో గ్రామ నాయకులు. ప్రజలకు వివరించడం జరిగింది



ఏలేశ్వరం, జూన్ 14,( జనం రిపోర్టర్):-కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలంఅంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 21 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విశాఖపట్నం లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొనడానికి భారత ప్రధాని నరేంద్రమోదీ, విచ్చేయుచున్నారు. స్థానిక శాసన సభ్యురాలు. వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి ముందుగా యోగా చేయడం వలన ఆరోగ్య స్థితిగతుల గురించి వివరించడం జరిగింది అలాగే ప్రతి గ్రామంలో నిర్వహించారు. ఏలేశ్వరం మండలం సి. రాయవరం గ్రామంలో మండల



పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో గ్రామ నాయకులు పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్, కోన సత్తిబాబు, బత్తుల గోపి, ఈపి ప్రసాద్, సి రాయవరం స్కూల్ చైర్మన్ మొల్లి కృష్ణ, మండల అభివృద్ధి అధికారి. కె. వి. సూర్యనారాయణ, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ యోగా ను ప్రతి ఒక్కరు తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.మణికంఠ, వెలుగు ఏ. పి. ఎం. సరస్వతి, గ్రామ సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శివ, ఉపాధి హామీ శ్రామికులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహకారం మానవత్వం చాటుకున్న హెల్పింగ్ యూత్ సభ్యులు



ఏలేశ్వరం, జూన్ 14, (జనం రిపోర్టర్):-ఏలేశ్వరం:ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సాయం బాధితులకు కొంత ధైర్యాన్ని కల్పిస్తుందని హెల్పింగ్ యూత్ సభ్యులు అన్నారు. స్థానిక క్వారీపేట,శాంతినగర్ కాలనీ చెందిన దెయ్యాల అప్పలరాజు పూరిఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిస్థాయిలో ఇల్లు మొత్తం కాలిపోవడంతో కట్టుబట్టలతో రోడ్డుపై ఉన్న బాధితులకు హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, వంట సామాగ్రి,ఫ్యాన్ తో పాటు,1000 రూపాయలు ఆర్థిక సహాయన్ని అందజేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న బాధితులను కొంతమేర ఆదుకునే అందుకు హెల్పింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు ముందుకు రావాలని కోరారు.అగ్నిప్రమాదం సంభవించడం వల్ల బాధితులకు ఆస్తి నష్టం జరిగిందని పేదలను ఆదుకుని వారిని ఆర్థికంగా పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోక వెంకటేష్,ఎం.స్వరూపు, ఎస్.కెఅలీషా,ఎస్.కె. అలీ,కె. దుర్గాప్రసాద్,పెండ్యాల రాజు,హెల్పింగ్ యూత్ సభ్యులు.పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి కి

### ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు తోగరి. తిరుపతి.....



రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 14. కార్మిక, ఉపాధి కల్పన శాఖ, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి తన సొంత నియోజకవర్గం చెన్నూరు మొదటిసారిగా వెళుతున్న క్రమంలో, వారిని కన్నాల టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్కాల సతీష్ బుర్ల నారాయణ ఈసారపు శివ కొత్తపల్లి నరేష్ ఇంకా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తోగరి తిరుపతి తెలిపారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుంది మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు



రాజవొమ్మంగి, జూన్ 14 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు తదితరులతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గణజాల తాతారావు మాట్లాడుతూ యోగా వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆధ్యాత్మిక ప్రశాంతతకు నిలయమని తెలిపారు ఈకార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ,సొసైటీ మాజీ చైర్మన్ గణజాల తాతారావు,గంగాధర్,మల్లేశ్వరరావు,పాఠశాల కమిటీ సభ్యులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి స్టేడియం లో భారీగా కోతుల మందలు...

### వాకర్స్ ను భయబ్రాంతులకు గురి చేస్తున్న కోతులను తరలించాలి.... -మద్దెల దినేష్...



రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 14. సింగరేణి స్టేడియం లో ఉదయం 06:00 గగంటల నుండి 8:00 గంటల వరకు రోజు కోతులు మందలు మందలుగా రావడంతో స్టేడియంకు వాకింగ్, జీమ్,యోగ, ఇతర వ్యాయామాలకు వచ్చే మహిళలు, వృద్దులు, యువతీ, యువకులు మీదకు కోతులు వచ్చి భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి, రామగుండం నగర పాలక సంస్థ వెంటనే స్పందించి కోతులను స్టేడియం నుండి దూరంగా ఉన్న అడివులలోకి తరలించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అధికారులను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రామగుండం నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగం టెండర్ల ద్వారా ఒక ఏజెన్సీకి కోతుల బెడద తీర్చడానికి 10 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు పిలవడం అభినందనీయం అని, టెండర్ దక్కించుకున్న ఏజెన్సీ బుధ , గురువారాల్లో, శుక్రవారల్లో రామగుండం రైల్వే స్టేషన్ తోపాటు పరిసరాలలో ఉన్న కోతులను పట్టి ప%శీ%జరాలలో బంధించి, దూరప్రాంతలైన అడవిలకు వదిలేయడం శుభపరిణామని అన్నరు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ఇండ్ల వైపు కోతులు తిరుగుతుంటే ప్రజలు జంకుతున్నారని, ముఖ్యంగా 5వ. ఇంక్ లైన్ చుట్టు ప్రక్కల డివిజన్ల లో ముఖ్యంగా 33వ. డివిజన్ లో ఇండ్ల మీదికి ఇంట్లో ఉన్న చెట్ల పైకి రేకుల మీదికి వచ్చి నాన హంగామా సృష్టిస్తూ, కోతులు ప్రజలను తిర్వ ఇబ్బందులకు చేస్తున్నాయని, కొన్ని రోజులు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను దినేష్ డిమాండ్ చేసారు.

# 100% సూపర్ సిక్స్ పథకాలు అమలు దిశగా ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం

### నా పేరు అమరాది వెంకట్రావు ప్రత్తిపాడు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడను



ప్రతిపాడు, జూన్ 14, (జనం రిపోర్టర్):-కాకినాడ జిల్లా, ప్రతిపాడు నియోజకవర్గం,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకొన్న సందర్భంగా రాష్ట వ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగా మా శాసన సభ్యురాలు. వరుపుల సత్యప్రభ రాజా అధ్వర్యంలో నియోజక వర్గంలో కూడా విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకోవడం జరిగింది. ఈ విజయోత్సవ ర్యాలీ లో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కి ప్రతీ గ్రామంలో ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. పూలు చల్లుతూ, పూల



మాలలు వేస్తూ, గజ మాలలు వేస్తూ, హారతులు ఇస్తూ, జేజేలు పలుకుతూ , బాణ సంచా కాలుస్తూ, సంబరాలు చేసుకొంటూ స్వాగతం పలికారు.ప్రజలు అంతా ఎన్డీఏ కూటమి పాలన పట్ల సంతోషంగా ఉన్నారు. తల్లికి వందనం లబ్ధిదారులు అయితే రెట్టింపు సంతోషంగా ఉన్నారు.కానీ ఈరోజు పేపర్ లో ఒక వార్త చూసాం.మురళి రాజు అనే వ్యక్తి మా విజయోత్సవ ర్యాలీని విమర్శిస్తూ మీడియాలో ప్రకటన ఇచ్చారు.మురళి రాజు అనే వ్యక్తి ఒక విషయం గుర్తుంచుకోవాలి. ముందుగా మీరు ఎన్నికల వరకూ ఏ పార్టీలో ఉంటారు. ఎన్నికలలో ఏ పార్టీ కి పని చేస్తారు.ఎన్నికలు అయిన వెంటనే ఏ పార్టీ కి పని చేస్తారు.సమాధానం చెప్పాలి.మీరు ఏ స్థాయి వ్యక్తి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.మీ స్థాయి గుర్తుంచుకొని మాట్లాడటం మంచిది.డబ్బులు హోదా ఇస్తాయి అనుకోవడం తప్పు. డబ్బులు బాగా సంపాదించారు. మంచిది. స్థాయి గుర్తుంచుకొని మాట్లాడితే ఇంకా మంచిది. ఇంక విజయోత్సవ ర్యాలీ గురించి మాట్లాడుతూ అవినీతి , అరాచకం, రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ ఏవేవో మాట్లాడారు. మీకు సమాధానం చెప్పి మీ స్థాయి పెంచడం నాకు ఇష్టం కూడా లేదు. కానీ రాజకీయాలలో ఉన్నాము కాబట్టి సమాధానం చెబుతున్నాం.ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నియోజక వర్గంలో మా శాసన సభ్యురాలు 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారు.మరో పది కోట్ల రూపాయలతో ప్రస్తుతం నియోజకవర్గ%శీ%లో అభివృద్ధి పనులు చేస్తున్నారు.బిటి రోడ్లు వేశారు. సీసీ రోడ్లు వేస్తున్నాం.గోశాలలు నిర్మిస్తున్నారు.అంగన్వాడీ భవనాలను నిర్మిస్తున్నారు.ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారు.పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారు.పెన్షన్లు సమయానికి ఇవ్వగలుగుతున్నాం.అన్నా క్యాంటీన్ ద్వారా కడుపు నిండా పేదలకు ఆహారం పెడుతున్నాం. తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తున్నాము. త్రాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. రైతులకు సాగునీరు అందించేందుకు నదుల అనుసంధానం జరుగుతుంది. పోలవరం,అమరావతి ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.యువతకి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు రాబోతున్నాయి. పరిశ్రమలు ప్రాజెక్టులు ద్వారా ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి.ఉద్యోగులకు సమయానికి జీతాలు అందుతున్నాయి.ఇంతకంటే ఏం చేయాలి. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలను నూటికి నూరు శాతం అమలు చేస్తామని మా నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చెబుతున్నారు. ఈ సారి మాట్లాడితే సమాధానం ఇంకా తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తూ మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలి అని మురళీ రాజు ని కోరుతున్నాము.

## బీకేఎస్ తహసిల్దారుగా పుణ్యవతి

బుక్కరాయసముద్రం జనం రిపోర్టర్ తహసిల్దార్ పుణ్యవతిని బుక్కరాయసముద్రం తాసిల్దార్ గానే కొనసాగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. మూడు రోజుల క్రితం ఆమెను పుట్లూరు కుబదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. దీంతో మండలంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తాహసిల్దార్ పరిష్కరిస్తున్నారు. ప్రజల సమస్యల పరిష్కరించడంలో తాహసిల్దార్ ప్రత్యేక చోరవ చూపేవారని మండల ప్రజలు పేర్కొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు సీఐ వీరా నాయక్





పొన్నూరు జూన్ 14. జనం రిపోర్టర్:మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసి భారీ జరిమానా విధిస్తామని పొన్నూరు అర్బన్ సీఐ వీరా నాయక్ హెచ్చరించారు.శనివారం పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో ఎస్సై శ్రీహరితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు.లైసెన్స్ లేని, త్రిబుల్ డ్రైవింగ్ రోడ్డుపై వాహనాలు నిలిపిన వారికి సూచనలు సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## డిసిఎం ఎస్ చైర్మన్ ను కలిసిన పొన్నూరు జనసేన నాయకులు..



పొన్నూరు జూన్ 14 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా డీసీఎంఎస్ జిల్లా సహకార శాఖ బ్యాంక్ చైర్మన్ గా ఎన్నికైన వడ్రాణం హరిబాబును పొన్నూరు జనసేన పార్టీ నాయకులు శనివారం జరిగిన ఆయన అభినందన సభలో పాల్గొని అభినందించారు. కార్యాలయంలో పొన్నూరు పట్టణానికి చెందిన జనసేన నాయ కులు యన్నం నాయుడు, మిరియాల చంద్రకాంత్, తోట నాగరాజు, పోకల సుధాకర్,మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి అభినందించారు. మరిన్ని ఉన్నత పదవులు అలంకరించిప్రజాసేవ చేయాలనే వారు ఈ సందర్భంగా అభిలాషించారు. శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పొన్నూరు జనసేన నాయకులకు వడ్రాణం హరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్..



పొన్నూరు జూన్ 14. జనం రిపోర్టర్:వివిధ వనరుల నుంచి వచ్చిన డేటాను ఒకే ఫార్మాట్లో సమీకరించడానికి ఆన్టాలజీలు ఉపయోగపడతాయని ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాసకుమార్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో "సెకండ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నెట్‌వర్క్స్ అండ్ సాఫ్ట్ కంప్యూటింగ్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను శనివారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ ఏఐ సిస్టమ్‌లు ఒక నిర్దిష్ట పరిసరంలో అర్థం చేసుకోవడం, నిర్ణయం తీసుకోవడం, లేదా సహాయపడే విధంగా రూపొందించడంలో ఆన్టాలజీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఏఐ సిస్టమ్‌లు సమాచారాన్ని అర్థం చేసుకునే విధంగా నిల్వ చేయాలంటే, ఆన్టాలజీలు అవసరమన్నారు. ఉదాహరణకు ఆరోగ్య రంగంలో 'రోగి', 'లక్షణం', 'ఔషధం' లాంటి భావనల మధ్య సంబంధాలుగా తెలియజేసారు. సాధారణ కీవర్డ్ సెర్చ్‌కు బదులుగా, అర్థాన్ని తెలుసుకొని ఫలితాలను ఇవ్వడంలో ఆన్టాలజీలు సహాయపడతాయన్నారు. భాషను అర్థం చేసుకోవడంలో ముఖ్యంగా తర్జుమా, ప్రశ్నల సమాధానాలు, చాట్బాట్‌ల అభివృద్ధిలో ఆన్టాలజీలు ఉపయోగపడతాయని వెల్లడించారు. వాతావరణం, ట్రాఫిక్, విద్యుత్ వినియోగం వంటి డేటాను బుద్ధిమంతమైన విధంగా ప్రాసెస్ చేయడంలో కూడా ఆన్టాలజీలను వినియోగిస్తారన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన జైపూర్‌లోని ఎంఎన్ఐటీ%-% సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్‌బాబు బత్తుల మాట్లాడుతూ ఏఐ ఆధారిత వ్యవస్థలు బ్యాంకింగ్‌లో వినియోగదారుల ప్రవర్తనలను విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించగలవన్నారు. ఏఐ, ముఖ్యంగా మిషన్ లెర్నింగ్ మోడల్స్, నెట్‌వర్క్‌లో జరిగే చట్టవిరుద్ధ చర్యలను ముందుగానే గుర్తించి అప్రమత్తం చేస్తాయని వెల్లడించారు. ఒక కంపెనీ లేదా సంస్థలో సాధారణ పనితీరు నుంచి భిన్నంగా ఉన్న కార్యకలాపాలను గుర్తించడంలో కూడా ఏఐ ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఏఐ పాత డేటా ఆధారంగా భవిష్యత్తులో వచ్చే ముప్పులను కూడా ఊహించగలదని, ఇది సంస్థలకి ముందస్తుగా రక్షణ చర్యలు తీసుకునే అవకాశాన్ని ఇస్తుందన్నారు. పౌరుల భద్రతను పెంచేలా సీసీ కెమెరాలు, ట్రాఫిక్ మానిటరింగ్, ఎమర్జెన్సీ సేవలను మరింత సమర్థవంతంగా నడిపించడంలో ఏఐ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పేషెంట్ డేటాను రహస్యంగా ఉంచేందుకు ఏఐ ఆధారిత ఎన్‌క్రిప్షన్, యాక్సెస్ కంట్రోల్ మెథడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేసారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఐటీ సిల్‌చార్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. సుగన్య దేవి, ఎన్ఐటీ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యూఎస్ఎన్ రాజు, హైదరాబాద్‌లోని మైక్రోసాఫ్ట్ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆదిత్య సాలాది, యూనివర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి జనం రిపోర్టర్:అమరచింత మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆద్వర్యంలో చేగువేరా 97వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి చంటి అధ్యక్షతన జరగగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి రాఘవేంద్ర డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బి వెంకటేష్ మాట్లాడుతూ నేటి యువత చేగువేరా ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ వైద్య విద్యలో పట్టా తీసుకొని ప్రజలు నిరుద్యోగులు కార్మిక వర్గం దోపిడికి గురవుతున్నారని వారికి సమస్యలే ధ్యేయంగా పనిచేస్తూ ప్రపంచంలో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా స్పందించడానికి సిద్ధంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బొగ్గు రఘు, ఆటో రాము కర్ణ ,శంకర్ ,రాజు, మోహన్ ,రసూల్, అమీన్ అటో వెంకటేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఓఇ గౌళిదొడ్డి లో ఎంపిసి, బిపిసిని యదావిధిగా కొనసాగించాలి
## చాతల్ల సదానందం రాష్ట్ర కన్వీనర్ పిపిఎల్ డిమాండ్



హసన్ పర్తి మండలం జనం రిపోర్టర్:రంగారెడ్డి జిల్లా గౌళిదొడ్డి లో నడుస్తున్న సిఓఇ,ఎంపిసి, బిపిసి,బాలికలు,బాలురు ప్రతిభా ప్రీమియర్ కళాశాలను యదావిధిగా కొనసాగించాలని ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం రాష్ట్ర కన్వీనర్ చాతల్ల సదానందం రాష్ట్ర ప్రభుత్వాన్ని,గురుకులాల కార్యదర్శి అలగు వర్షిణి ని డిమాండ్ చేస్తున్నాను.లేనియెడల సోమవారం నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తాము.దీనికీ పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం,కార్యదర్శి అలగు వర్షిణి వహించాలని తెలియజేస్తున్నాను

## వృద్ధురాలికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన సదానందం..
## రక్తదానం చేసిన సదానందంను అభినందిస్తున్న మండల ప్రజలు...



చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):అనారోగ్యంతో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి చెందిన కాదం సత్యమ్మ(80) అనే వృద్ధురాలుకు రక్తం తక్కువగా ఉందని రక్తం తప్పనిసరిగా ఎక్కించాలని వైద్యులు సూచించడంతో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ ఫోటో గ్రాఫర్ బరిగెల సదానందం వారి స్నేహితుడి కోరిక మేరకు ఆసుపత్రికి వెళ్లి శనివారం రక్తదానం చేసినట్టు చెప్పారు. ప్రాణాపాయంలో ఉన్న వృద్ధురాలికి నిస్వార్థంగా రక్తదానం చేసి వృద్ధురాలి ప్రాణం కాపాడిన సదానందమును మండల ప్రజలు అభినందిస్తున్నారు.ప్రపంచ రక్తదానం దినోత్సవం రోజు తాను రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఆదుకోవాలని సదానందం కోరారు.

## సిపిఐ మండల మహాసభ ను జయప్రదం చేయండి...
## ముత్యాల యాదిరెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



జనం రిపోర్టర్, అనిల్ కుమార్, సిటీ ఇంచార్జి ( జూన్ 14):- రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం నందు జూన్ 18 తారీఖున జరిగేటి సిపిఐ మండల మహాసభ ను జయప్రదం చేయుటకు తమ వంతు ఆర్థిక సహాయం చేయాలనీ గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డిని తన స్వగృహం దగ్గర కలిసిన అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి కమిటీ కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అజ్మీర్ హరిసింగ్ నాయక్, దూపం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రక్తపు బొట్టు... ఒక జీవితాన్ని నిలుపుతుంది...




జనం రిపోర్టర్,అనిల్ కుమార్, సిటి ఇంచార్జ్( జూన్ 14 ):- శనివారం రోజు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాలకను కాపాడాలి అని బావోజు సిద్దేశ్వర చారి అన్నారు,ఆపదలో ఉన్నవారికి ప్రతిసారి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిరక్తదానం చేస్తూ ప్రాణాలను కాపాడే ప్రతి దాతకుమనస్ఫూర్తిగా అభినందనలు, కృతజ్ఞతలు,మీ రక్తం ఒకరి జీవితాన్ని తిరిగి తీసుకురావచ్చు.మీరు చేయగలిగేది ఒక అసాధ్యమైన దానం కాదుకానీ ఒక అద్భుతమైన ఆశఈసారి మీరు కూడా ముందుకు రండి.రక్తదానం చేయండి బావోజు సిద్దేశ్వర చారి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ మహేశ్వరం నియోజకవర్గం తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య.....

జనం రిపోర్టర్,అనిల్ కుమార్, సిటి ఇంచార్జ్ (జూన్ 14):-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న మృతదేహం లభించడం జరిగిందని,ఎమ్మెల్యే ఇంట్లో పనిచేసే గంధమల్ల రవి అనే వ్యక్తి ఐలయ్య ఇంట్లోని 3వ అంతస్తు లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కాలంకాలం రేపుతుంది,గత కొంతకాలంగా గంధమల్ల రవి భార్యకు ఎమ్మెల్యేకు అక్రమ సంబంధం ఉందని ఆరోపణలు ఈ విషయమై వారం రోజుల క్రితం ఐలయ్య ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం,దీంతో మనస్తాపం చెందిన గంధమల్ల రవి నిన్న శుక్రవారం రాత్రి ఇంట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు,ఈ విషయాన్ని బైటికి పొక్కకుండా విశ్వప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య పై కేసు నమోదు చేయాలనీ స్థానికులు ఆరోపిస్తున్నారు.

## సామ్రాజ్య వాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ శిఖరం చేగువేరా
### చే స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి : ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట. లక్ష్మణ్



మేడ్చల్ జిల్లా, మేడిపల్లి జూన్ 14, జనం :సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ దృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో "చేగువేరా 97వ జయంతి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చేగువేరా చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రో తో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్య రావడం ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని, బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారనికొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందని, చనిపోయిన చేగువేరా మృతదేహం దగ్గరకు వెళ్లి చూడడానికి అమెరికా సైన్యానికి చెమటలు పడ్డాయని, చే చనిపోయి కూడా అమెరికాను ఒకరోజు పాటు భయపెట్టాడని, అంతటి పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడు చేగువేరాని, ఆ ఉద్యమ కారుని పోరాట స్ఫూర్తితో విద్య వ్యతిరేక విధానాలపై, దేశంలో ఉన్న అసమానతలపై, అకలి లేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, చిన్నబాబు, ఎండీ అన్వర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్, అరవింద్ , శశికుమార్, మహేష్, శ్రీహరి, సందీప్,తేజ , సాయి , వినోద్, వెంకట్, రాము తదితరులు పాల్గొన్నారు.

## : నాగ సీతారాములు గారిని సన్మానించిన చుంచుపల్లి మండల ధన్బాద్ గ్రామ కాంగ్రెస్ నాయకులు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, జనం రిపోర్టర్ (జూన్ 14):- రుద్రంపూర్ జూన్14 నవ భూమి : టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన నాగ సీతారాములు గారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ధన్బాద్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జేమ్స్ సునీల్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు గారు చేస్తున్న కృషిని గుర్తించిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే



, సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క మంత్రులు ,పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు, ఈసారి నాగ సీతారాములు గారికి టీ పీ సిసి జనరల్ సెక్రటరీగా అవకాశం ఇయ్యడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోనే కాక జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి ఆయనకు నామినేట్ పదవి ఇవ్వాలన్నారు. యాదవ వర్గానికి చెందిన సీతారాములకు ఇవ్వడం వల్ల బీసీలకు సమన్యాయం చేసినట్టు అయిందన్నారు. ఒకే పార్టీ ఒకే సిద్ధాంతాన్ని నమ్మిన నాగ సీతారాములు గారు ఎన్ని ఒడిదడుగులు ఎదుర్కొన్నప్పటికీ పార్టీ మారకుండా కొత్తగూడెం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి అన్ని తానై పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు. అదేవిధంగా కరోనా కష్ట సమయంలో కూడా కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేమ్స్ సునీల్, నాగేష్, శ్రీరాములు,సీతారాములు, నాగరాజు, కీర్తి కుమార్, సూరిబాబు, నరేష్, పాల్ రాజ్, శ్రీరాములు, రవి, భూక్య శ్రీదేవి నాయక్, నాగ, సౌజన్య, నాగలక్ష్మి, తదితరులు పాల్గొని సీతారాములు గారిని సన్మానించారు.

## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఉత్తమ మార్గం...
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్ రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్ణ కుమార్




జనం రిపోర్టర్, అనిల్ కుమార్, సిటి ఇంచార్జ్( జూన్ 14 ):- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలో గల అన్ని కోర్ట్ ప్రాంగణాలలో ఈ రోజు అనగా 14-06-2025 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడమైనది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్ రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్ణ కుమార్ మాట్లాడుతూ ఈ జాతీయ లోకాదాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ లోకదాలత్ లో సెటిల్ చేసుకోవడం ద్వారా తాము సివిల్ కేసులలో చెల్లించిన కోర్ట్ ఫీస్ కూడా తిరిగి పొందొచ్చు అని చెప్పారు. తమ కేసులను అనగా ఆస్తి పరమైన కేసులు మరియు కుటుంబ సమస్యల కేసులు పరిష్కారం చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్ మరియు మధ్యవర్తిత్వం ఒక మంచి వేదిక అని చెప్పారు. లోక్ అదాలత్ లో కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టే అని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి / సీనియర్ సివిల్ జడ్జి శ్రీ మతి %ూ%. శ్రీ వాణి మాట్లాడుతూ రంగా రెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్ట్ ప్రాంగణాలలో 22 లోక్ అదాలత్ బెంచిలు ఏర్పాటు చేశామని ఇందులో రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్ కేసులు ,సివిల్ దావాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కన్స్యూమర్ కోర్టు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకొన్నారు అని చెప్పారు. ఈ లోక్ అదాలత్ నిర్వహించుటలో పోలీస్ వారు, ఇన్సూరెన్స్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పానెల్ అడ్వొకేట్స్ మరియు సిబ్బంది తమవంతు సహాయసహకారాలను అందించారు కక్షిదారులు సంతోషం వ్యక్త పరిచారు. ఇట్టి జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కక్షిదారులకు ఉచితంగా భోజనాన్ని అందించింది ఇందులో రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహన ప్రమాదభీమా కేసులు, బ్యాంకు రికవరీ మరియు ప్రీలిటిగేషన్ కేసులు అన్ని కలిపి సుమారు 2,05,000 పై చిలుకు కేసులు పరిష్కరించబడ్డాయి. అలాగే అన్ని కేసులలో కలిపి.5,24,82,919/- రూపాయల వరకు నష్ట పరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించడం జరిగింది అని తెలిపారు.

## జీవో నం.118 బాధిత కాలనీల సమస్యలను పరిష్కరించాలి అని...సీఎం ని కోరిన మధుయాష్కి గౌడ్



. జనం రిపోర్టర్,అనిల్ కుమార్, సిటి ఇంచార్జ్ (జూన్ 14):-ఎల్బీనగర్ నియోజకవర్గంలోని జీవో నం.118 బాధిత కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. శనివారం రోజు ఉదయం జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను మధుయాష్కీ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్, నాగోల్ డివిజన్ తదితర ప్రాంతాలలో 2007 నుంచి రిజిస్ట్రేషన్ల సమస్య ఉన్న విషయాన్ని వివరించారు. ఎంపీగా మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్య వహించిన రేవంత్ రెడ్డి కి రిజిస్ట్రేషన్ల సమస్య తెలుసునని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో లబ్ధి కోసం హడావుడిగా స్వార్థపూరితంగా జీఓ 118 ను తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించకపోగా.. కొత్త సమస్యలు తెచ్చి పెట్టారని వివరించారు. అప్పటి సీఎం ఫోటోతో పాటు కన్వీనియన్స్ డీడ్ లను అందజేశారని.. వాటి వల్ల ఇళ్లకు బ్యాంక్ లోన్లు రాకపోగా , ఆ భవనాలకు విలువ లేకుండా పోయిందని వివరించారు. ఆ భవనాలను విక్రయించే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించిన తీరుతో ప్రజలంతా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. సమస్యను ఉన్నతాధికారులకు వివరించి.. పరిష్కరించేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా సీఎంని మధుయాష్కీ కోరారు. ఈ మేరకు జీవో నం .118 సమస్యను వివరిస్తూ పరిష్కరించాలని లేఖను అందజేశారు. %ఞు% ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,మహిళా నాయకురాలు, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి లక్ష్మీ నరసింహుడు, స్వర్ణగిరి వేంకటేశుడి ని దర్శించుకున్న కూన శ్రీనివాస్ గౌడ్

ాఁ,:యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవస్థానాన్ని కెకెఎం ట్రస్ట్ చైర్మన్,కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం లో నేమూరి రాములు గౌడ్, వెంకటేష్ పటేల్, బాలప్ప, శ్రీనివాస్, చిట్టిబాబు, రమేష్ గౌడ్, శ్రీరాములు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

## పెద్దపల్లి రూరల్ ఎస్సై ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

పెద్దపల్లి పట్టణం లోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మల్లేశం ను శనివారం రాఘువాపూర్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి తిరుమల్, కల్వల రామస్వామి లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్, మంథని బాలురు గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ దార మధు, రియల్ ఎస్టేట్ సోల్లు రఘుపతి, కుమ్మరి సాగర్, బొంకూరి సాగర్, కల్వల అమన్ కుమార్ లు పాల్గొన్నారు.

## యాదగిరి లక్ష్మీ నరసింహుడిని, స్వర్ణగిరి వేంకటేశుడి ని దర్శించుకున్న కూన శ్రీనివాస్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవస్థానాన్ని కెకెఎం ట్రస్ట్ చైర్మన్,కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమం లో నేమూరి రాములు గౌడ్, వెంకటేష్ పటేల్, బాలప్ప, శ్రీనివాస్, చిట్టిబాబు, రమేష్ గౌడ్, శ్రీరాములు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు

## దళిత సేవారత్న అవార్డును అందుకున్న దుర్గం ప్రమీల నగేష్ దంపతులు
### దుర్గం ప్రమీల నగేష్ దంపతుల సేవలు గొప్పవి
### సామాజిక సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప గుర్తింపు
### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ దంపతులు దళితసేవా రత్న అవార్డును 2025 సంవత్సరానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతుల తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటి ఎంపిక చేసినది. ఈ మేరకు శనివారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా దుర్గం ప్రమీల నగేష్ దంపతులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుర్గం ప్రమీల నగేష్ దంపతులను శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దుర్గం ప్రమీల నగేష్ దంపతులు ప్రజా సేవ లో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, పే బ్యాక్ టు దా సొసైటి నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తూ, కరోనా విపత్కర సమయంలో ఎంతో మంది నిరుపేదలకు నిత్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేసినందుకు, నిరుపేదలకు విద్యా, వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు, రక్తదానం, విద్యాదానం, సేవాదానం, ఉద్యమాలు, పోరాటాలు, ఇతర సేవలతో, పౌర హక్కులు, మానవ హక్కులు, అవినీతి, అక్రమాలు దోపిడి నిర్మూలనకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషికి, ఇటీవల తమ ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం మంచి గుర్తింపు నిచ్చిందన్నారు. అవార్డు గ్రహీతలు దుర్గం ప్రమీల నగేష్ లు మాట్లాడుతూ అవార్డు తో తమ పై మరింత బాధ్యత పెరిగినదని సమాజసేవకు 24/7 తమ శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలిపారు. తాము చేసే సేవా కార్యక్రమాలకు వెన్నంటి ఉంటు సహకరిస్తున్న సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్, నేతకాని సంఘం సభ్యులకు, ఈ అవార్డు ఎంపికకు కృషి చేసిన డాక్టర్ లక్ష్మీదేవి నర్సయ్యకు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తికి, ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చేగువేర ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

చేగువేరా 97వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోయూత్ ఐకాన్ "చే" జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బూడిద తిరుపతి, విద్యార్థి జేఏసీ నాయకులు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "చే" అంటే సాహసం, పోరాటం, ప్రవహించే ఉత్తేజం, సామ్రాజ్య వాదులను గడగడ లాడించిన విప్లవ కెరటం, వైద్యుడు, మార్క్సిస్టు, రచయిత, విప్లవకారుడు, సమాజంలో స్వేచ్ఛ సమానత్వం కోసం సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి "చే" అని ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్ల గురువేష్, మంథని రాజేశం, వేల్పుల సురేష్, విరుగురాల ప్రసాద్, చిట్యాల కుమార్, తాటి బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి మండలంలో యద స్వేచ్ఛగా నకిలీ విత్తనాలు మరియు ఎరువులు అమ్మకాలు..
### అధికారుల తనిఖీలు లేకపోవడం లోపం.
### . అధికారులకు ముడుపులందుతున్నట్లు రైతుల విమర్శలు...

తుగ్గలి మండలంలోని పలు గ్రామాలలో యధా స్వేచ్ఛగా నకిలీ విత్తనాలు మరియు ఎరువులు అమ్మకాలు జరుగుతున్నట్లు పలు విమర్శలు వస్తున్నాయి అయినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు మండలంలోని పర రైతులు విమర్శించారు.వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలు మరియు ఎరువులు పై అధికారులు దృష్టి పెట్టిల ని మండలంలోని పలు రైతులు కోరుతున్నారు. పర్మిట్ లేని వేరే రాష్ట్రాల నుండి విత్తనాలు కొనుగోలు చేస్తూ రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కనుక ఇప్పటికైనా సంబంధిత మండల అధికారులు విత్తనాలు మరియు ఎరువులు అమ్మే షాపులపై తనిఖీ నిర్వహించి రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు. ఇంట్లోనే వేరే రాష్ట్రాలకు చెందిన విత్తనాలను ఉంచి రైతులకు అమ్ముతున్నట్లు లైసెన్స్ లేకుండా షాపులు నిర్వహిస్తున్నారని మండలంలోని రైతులు తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు నకిలీ విత్తనాలను నిర్మూలించాలని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరారు.

## గూడెం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫారానికి చెట్లతో పచ్చగా నిండిపోయిన ట్రాన్స్ఫారం

చిన్నంబావి మండలం లోని గూడెం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫారానికి చెట్లతో పచ్చగా ట్రాన్స్ఫారం అంతా నిండిపోయి ట్రాన్స్ఫారం కాడ అంతా చెత్త పెరిగి ట్రాన్స్ఫారం అంతా తీగ అల్లుకపోవడం జరిగింది ట్రాన్స్ఫారం ఎక్కడ ఉందో కూడా కనిపించే పరిస్థితిలో లేదు విద్యుత్ అధికారులు గాని గ్రామపంచాయతీ కార్యదర్శి గాని సిబ్బంది గానీ తొలగించకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ఇది ముందే వర్షాకాల సీజన్ కాబట్టి విద్యుత్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్ఫారానికి అల్లుకుపోయిన తీగను అంతా తొలగించి శుభ్రపరచాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు,

## మానవుల మానసిక ఆరోగ్య ఆనందానికి యోగా అవసరం...
### మండల టీడీపీ కన్వీనర్ ఆర్ తిరుపాలు నాయుడు.

,:తుగ్గలి మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలో స్థానికంగా ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో పత్తికొండ నియోజక వర్గపు ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు మండల టీడీపీ కన్వీనర్ ఆర్ తిరుపాలు నాయుడు నేతృత్వంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ ఆర్ తిరుపాలు నాయుడు మాట్లాడుతూ మానవులు నిరంతర అలుపెరగని జీవితంలో అత్యంత కీలకమైనది యోగా యోగా చేయడం వలన మనషులు మానసికంగానూ ఆలోచనల పరంగాను మనశ్శాంతిగా ఉంటారని అందుకు మానవులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఉదయం వేళల్లోనూ సాయంకాలం వేళల్లోనూ తప్పనిసరిగా యోగాసనాలు చేయాలని అల చేయడం వలన మనషులు ఆరోగ్యంగా హుందాగా ఉంటారని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ పులిరాజు.ఇంజినీరింగ్ అసిస్టెంట్ సుమన్.అంగన్ వాడి టీచర్లు మాధవి.నరసమ్మ.శకుంతల.హెల్త్ కార్యకర్తలు పార్వతి.మహిళా పోలీస్ లక్ష్మి.గ్రామ వి ఆర్ ఓ రాజేశ్వరి. రాంపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం రైతులతో రేవంత్‌రెడ్డి ముఖాముఖి..

### కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు



**హైదరాబాద్, :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 16న వ్యవసాయ యూనివర్సిటీలో 'రైతు నేస్తం' కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, అధికారులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని రైతు నేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించనున్నారు. రైతు నేస్తం కేంద్రాల్లోంచి అన్నదాతలతో రేవంత్‌రెడ్డి ముచ్చటించనున్నారు. ప్రతి ప్రాంతం నుంచి కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎస్.. కలెక్టర్లకు ఆదేశించారు. దీంతో కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది దేశంలోకి ముందుగానే రుతుపవనాలు ప్రవేశించాయి. ప్రస్తుతం తెలంగాణలో ఆయా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంటలకు సంబంధించి రైతులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. ఏఏ పంటలు వేయాలి.. ఎలాంటి ఎరువులు వాడాలి? తదితర అంశాలపై ముచ్చటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఇరాన్‌తో సంఘర్షణ..
## భారత్‌కు క్షమాపణ చెప్పిన ఇజ్రాయిల్..




**న్యూఢిల్లీ,:** ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య తీవ్ర సంఘర్షణ జరుగుతోంది. ఇరాన్ అణు కార్యక్రమాలే లక్ష్యంగా శుక్రవారం ఇజ్రాయిల్ దాడులు ప్రారంభించింది. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ లోని అతిపెద్ద నగరమైన టెల్ అవీవ్‌ని ఇరాన్ క్షిపణులతో టార్గెట్ చేసింది. అయితే, ఇప్పుడు ఇజ్రాయిల్ పొరపాటున చేసిన పనికి భారతదేశానికి "క్షమాపణలు" చెప్పింది. భారతదేశ పటాన్ని ఇజ్రాయిల్ తప్పుగా చూపించింది. జమ్మూ కాశ్మీర్ ని పాకిస్తాన్‌లో భాగంగా, ఈశాన్య రాష్ట్రాలు నేపాల్‌లో భాగంగా చూపించింది. ఇరాన్ క్షిపణుల పరిధిని వివరించే క్రమంలో ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ భారతదేశ మ్యాప్‌ని తప్పుగా చూపించింది. ఐడిఎఫ్ శుక్రవారం మ్యాప్‌ను పోస్ట్ చేసింది, "ఇరాన్ ప్రపంచ ముప్పు, ఇజ్రాయెల్ అంతిమ లక్ష్యం కాదు, ఇది ప్రారంభం మాత్రమే" అని పేర్కొంది. "మాకు చర్య తీసుకోవడం తప్ప వేరే మార్గం లేదు" అని అది సైనిక దాడిని ప్రస్తావిస్తూ జోడించింది. మ్యాప్‌లో భారతదేశాన్ని కూడా ఇరాన్ క్షిపణి పరిధిలో చేర్చారు. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న సైనిక వివాదం మధ్య విడుదల చేసిన మ్యాప్‌పై భారతదేశం నుండి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. సోషల్ మీడియాలో ఇజ్రాయిల్ తీరుపై నెటిజన్లు మండిపడ్డారు. అయితే, ఈ తప్పుపై ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్(ఐడీఎఫ్) క్షమాపణలు తెలిపింది. ఈ మ్యాప్ సరిహద్దులను ఖచ్చితంగా వర్ణించడంలో విఫలమైందని, ఈ చిత్రం వల్ల జరిగిన ఏదైనా నేరానికి మేము క్షమాపణలు కోరుతున్నాము అని చెప్పింది. ఇజ్రాయిల్ పోస్ట్ చేసిన మ్యాప్ ప్రకారం, భారత్, రష్యా, చైనా సహా 15 దేశాలు ఇరాన్ క్షిపణి పరిధిలోకి వస్తున్నాయి.

## 'సురక్షిత ప్రాంతాలకు తరలించండి'..
## ఏది సురక్షితమో చెప్పలేం..!



ఇజ్రాయిల్ నిన్న(శుక్రవారం) చేసిన దాడుల తర్వాత ఇరాన్‌లో ఉంటున్న భారతీయ విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. ఒక్కసారిగా ఇజ్రాయిల్ విరుచుకుపడటంతో ఇరాన్‌లో భారీ నష్టమే వాటిల్లింది. ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు చేసింది. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' ప్రారంభించిన తర్వాత ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. భీకర దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ సహా పలువురు కీలక వ్యక్తులు మరణించారు. అయితే దీనికి ప్రతిగా ఇజ్రాయిల్‌పై ఈరోజు(శనివారం) ఇరాన్ మెరుపు దాడులు చేసింది. ఇరాన్ చేసిన క్షిపణి దాడులతో ఇజ్రాయిల్‌లో సైతం భారీ నష్టమే వాటిల్లినట్లే తెలుస్తోంది. ఇరు దేశాల మధ్య దాడులు తీవ్రతరం కావడంతో ఇరాన్‌లో ఉన్న భారత విద్యార్థులు వణికిపోతున్నారు. ఏ సమయంలో ఏ ముప్పు ముంచుకొస్తుందో అనే ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే ఇరాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలంటూ వేడుకుంటున్నారు. అధికారులు మాత్రం ప్రస్తుతం ఇక్కడ అంతా బాగానే ఉందని, మీరంతా సురక్షితంగా ఉన్నారనే భరోసా నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ భారత విద్యార్థులు మాత్రం ఈ దాడులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని, తమకు ఒకానొక సమయంలో భారీగా భూమి కంపించినట్లు అనిపించిందని, సురక్షిత ప్రాంతాలకు తరలించే యత్నం చేయాలని విన్నవిస్తున్నారు. ఈ యుద్ధ సమయంలో ఏది సురక్షిత ప్రాంతమనేది కూడా ఆ యూనివర్శిటీ అధికారులు చెప్పలేకపోతున్నారు. తమకు ఫలానా ప్రాంతం సురక్షితమైనదనే సమాచారం ఏదీ లేదని, మీరు దయచేసి సంయమనం పాటించాలని అంటున్నారు. 'మనమంతా సేఫ్ ప్లేస్‌లో ఉన్నాం. దయచేసి మీరు కామ్‌గా ఉండండి' అంటూ టెహ్రాన్ యూనివర్శిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్(టీయూఎంఎస్) అధికారులు చెప్పినట్లు కశ్మీర్ నుంచి వెళ్లి అక్కడ ఎంబీబీఎస్ రెండో ఏడాది చదువుతున్న తబియా జహ్రా పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్ నుంచి వెళ్లిన అలిషా రిజ్వీ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం మా డేటాను అధికారులు సేకరిస్తున్నారు. మా ఈ మెయిల్ అడ్రస్, ఫోన్ నంబర్లు తీసుకుంటున్నారు. ఒకవేళ మమ్మల్ని తరలించే అవసరం ఏర్పడితే అందుకు ముందుస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఉన్నారు' ని ఆమె పేర్కొన్నారు. వీరిద్దరి 5.5 ఎంబీఎస్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఇరాన్‌లోని టెహ్రాన్‌కు 2023లో రాగా, ఇప్పటికి రెండేళ్లు పూర్తి చేసుకున్నారు. ఇదే తరహాలో చాలామంది విద్యార్థులు ఇరాన్‌లోని ప్రస్తుత పరిస్థితుల నడుమ భయాందోళనలతో ఉన్నారు. ఇదిలా ఉంచితే, జమ్మూ కశ్మీర్ విద్యార్థి సంఘం.. భారత విదేశాంగ మంత్రి జై శంకర్‌ను కలిసింది. భారత స్టూడెంట్లు అక్కడ ప్రస్తుత భయానక పరిస్థితుల్లో ఉన్నారని, వారికి పదేపదే యుద్ధ సైరన్లు వినిపించడంతో వారు బెంబేలెత్తిపోతున్నారని జై శంకర్‌కు సదరు అసోసియేషన్ పెద్దలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు భారత ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇరాన్‌లో చదువుతున్న తమ పిల్లల కోసం తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. మరొకవైపు ఇరాన్‌లోని భారతీయుల కోసం అక్కడి భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు చేసింది. భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని అడ్వైజరీలో పేర్కొంది. అయితే ఇప్పుడు తాము ఉన్న ప్రదేశంలో ఉండలేకపోతున్నామనే ఆందోళన భారత విద్యార్థుల్లో వ్యక్తమవుతోంది.

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర.. ఇస్రో కీలక ప్రకటన

ఢిల్లీ: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసియాత్ర ఇస్రో కొత్త తేదీని ప్రకటించింది. జూన్ 19వ తేదీన శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర చేపట్టనున్నారు. యాక్సియం-4 మిషన్ కింద మరో ముగ్గురు ఆస్ట్రోనాట్లతో కలిసి ఆయన నింగిలోకి వెళ్లనున్నారు. అయితే, తొలుత మే 29న ప్రయోగం జరగాల్సి ఉండగా.. సాంకేతిక సమస్యలతో పలుమార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇస్రో కొత్త తేదీని ప్రకటించింది. ఇదిలా ఉండగా.. అంతకుముందు శుభాంశు శుక్లా రోదసియాత్ర వాయిదా పడిన విషయం తెలిసిందే. సాంకేతిక సమస్యతో యాత్రను వాయిదా వేస్తున్నట్లు స్పేస్‌ఎక్స్ తెలిపింది. రాకెట్‌లో లిక్విడ్ ఆక్సిజన్ లీక్ కారణంగా ప్రయోగం వాయిదా పడినట్లు 'ఎక్స్'లో పేర్కొంది. మరమ్మతులకు సమయం పడుతుందని.. త్వరలోనే కొత్త లాంచ్ తేదీని ప్రకటిస్తామని వెల్లడించింది. ప్రయోగ వాయిదా విషయాన్ని భారత రోదసి పరిశోధన సంస్థ (ఇస్రో) కూడా ధ్రువీకరించింది. ప్రయోగానికి ముందు బూస్టర్ టెస్టును తనిఖీ చేస్తుండగా ఈ సమస్యను గుర్తించినట్లు తెలిపింది. తొలుత లీక్ సమస్యను పరిష్కరించి పరీక్షించిన తర్వాత ప్రయోగం నిర్వహించాలని శాస్త్రవేత్తలు తేల్చారు. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్ నిర్వహిస్తోంది. ఇస్రో, అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యం వహిస్తున్నాయి. ఈ స్పేస్ క్యాప్సూల్‌ను ఫాల్కన్-9 రాకెట్ నింగిలోకి మోసుకెళుతోంది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్ బాధ్యతలు నిర్వహిస్తారు.

# టేకాఫ్ అవగానే మూగబోయి ఉంటాయి: నిపుణులు

### ఇంజన్ వైఫల్యమే!
### మేడే కాల్, వీడియోల్లో ఇంజన్ శబ్దమే విన్పించలేదు
### రెండు ఇంజన్లు విఫలమవడం అత్యంత అసాధారణం
### టేకాఫ్ సెట్టింగుల్లో లోపం, పైలట్ తప్పిదమే కారణం?



దేశాన్ని దిగ్భ్రాంతికి లోను చేసిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ (వీటీ-ఏఎన్‌బీ) 171 విమాన ప్రమాదానికి ఇంజన్ వైఫల్యమే కారణమై ఉంటుందని వైమానిక రంగ నిపుణులు అనుమానిస్తున్నారు. ఎందుకంటే పెను ప్రమాదాన్ని సూచిస్తూ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు పైలట్ చేసిన మేడే కాల్‌లోనూ, ప్రమాద వీడియోల్లోనూ విమానం ఇంజన్ శబ్దం అసలు విన్పించమే లేదు. దాన్నిబట్టి విమానం అప్పటికే పూర్తిగా థ్రస్ట్ (ఎగిరేందుకు అవసరమైన వేగం) పూర్తిగా కోల్పోయిందని విశ్లేషిస్తున్నారు. పక్షులు ఢీకొట్టడం వంటివి ఇందుకు కారణం కావచ్చంటున్నారు. అహ్మదాబాద్ విమానాశ్రయంలో పక్షుల బెడద ఎక్కువే. అయితే బోయింగ్‌లో అత్యాధునికమైన ఈ శ్రేణి విమానాల్లో రెండు అత్యంత శక్తిమంతమైన ఇంజన్లుంటాయి. ఒకటి అనుకోకుండా ఫెయిలైనా రెండో ఇంజన్ సాయంతో విమానం సునాయాసంగా ఎగరగలదు. దాన్ని బట్టి రెండు ఇంజన్లూ విఫలమై ఉంటాయని అనుకోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. కానీ 10 లక్షల ప్రయాణాలకు కేవలం ఒకసారి మాత్రమే అలా జరిగే ఆస్కారముంటుంది! ఇంధన కల్తీ, యాంత్రిక వైఫల్యం వల్ల కూడా ఇలాంటి పరిస్థితి తలెత్తవచ్చు. కానీ బోయింగ్ 787లో వాడేది అత్యంత శక్తిమంతమైన జనరల్ మోటార్స్ కంపెనీ తాలూకు జీఈఎన్‌ఎక్స్ ఇంజన్లు. అవి అత్యంత విశ్వసనీయమైనవి. ఈ నేపథ్యంలో ప్రమాద కారణం పెద్ద పజిల్‌గా మారింది. బ్లాక్‌బాక్స్ డేటాను పూర్తిగా విశ్లేషించిన మీదటే దీనిపై స్పష్టత వస్తుందని నిపుణులు అంటున్నారు. వారి విశ్లేషణ ప్రకారం ప్రమాద కారణాలు ఏమై ఉండొచ్చంటే...

#### టేకాఫ్ సెట్టింగుల్లో లోపం

విమానం టేకాఫ్ కాగానే లాండింగ్ గేర్ మూసుకోవాలి. సురక్షితమైన ఎత్తుకు చేరేదాకా రెండు ఫ్లాప్‌లూ (రెక్కల వెనక భాగం) విచ్చుకుని ఉండాలి. అప్పుడే విమానానికి ఎగిరేందుకు అవసరమైన శక్తి, ఊపు లభిస్తాయి. వీటన్నింటినీ టేకాఫ్ సెట్టింగులుగా పిలుస్తారు. ఇకగురువారం మధ్యాహ్నం ప్రమాద సమయంలో అహ్మదాబాద్‌లో ఏకంగా 43 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది. దాంతో వాయుసాంద్రత తక్కువగా ఉంది. అలాంటప్పుడు లాండింగ్ గేర్, ఫ్లాప్‌లు అత్యంత కచ్చితత్వంతో పని చేయడం చాలా కీలకం. కానీ ఏఐ171 విమానం గేర్ తెరుచుకునే ఉండగా ఫ్లాప్‌లు మూసుకుపోయాయి. ఇది పెను ప్రమాదానికి దారితీసే అసాధారణ పరిస్థితి. దీనివల్ల పైకెగిరేందుకు కావాల్సిన శక్తి సమకూరక విమానం అదుపు తప్పుతుంది. పైగా అవసరమైన థ్రస్ట్ లభించకుండానే పైలట్ టేకాఫ్‌కు ప్రయత్నించి ఉంటాడంటున్నారు. ఇలా ఫ్లాప్‌లు వెంటనే ముడుచుకుపోవడం వల్లే 2008లో స్పాన్‌ఎయిర్ విమానం కుప్పకూలింది.

#### సరిపోని థ్రస్ట్

బోయింగ్ ఇంజన్లు శక్తిమంతమైనవే అయినా విమానం బరువు, రన్‌వే పొడవు, ఉష్ణోగ్రత తదితరాల ఆధారంగా టేకాఫ్‌కు నిర్దిష్ట థ్రస్ట్ సెటింగ్‌లు అవసరమవుతాయి. 43 డిగ్రీల ఎండ ఉన్నందున ఇంజన్ సామర్థ్యం సహజంగానే కాస్త తగ్గుతుంది. అలాంటప్పుడు టేకాఫ్‌కు మామూలు కంటే అధిక థ్రస్ట్ తప్పనిసరి. కానీ ఏఐ171 పైలట్ రొటేషన్ స్పీడ్‌ను పొరపాటుగా లెక్కించి తక్కువ థ్రస్ట్ ప్రయోగించి ఉండొచ్చు. 241 మంది ప్రయాణికులు, భారీ లగేజీ, ఏకంగా 1.25 లక్షల లీటర్ల ఇంధన బరువు దీనికి తోడై విమానం సజావుగా ఎగరలేకపోయి ఉంటుంది.

#### లాండింగ్ గేర్ వైఫల్యం

ప్రమాద సమయంలో ఏఐ171 విమానం లాండింగ్ గేర్ తెరుచుకునే ఉంది. ఇది డ్రాగ్‌కు దారితీస్తుంది. దాంతో విమానం సజావుగా ఎగరలేదు. అందుకే టేకాఫ్ అయ్యాక క్షణాల్లోనే గేర్ మూసుకోవాల్సి ఉంటుంది. కానీ తొలుత దాదాపుగా మూసుకున్న ఏఐ171 లాండింగ్ గేర్ ఆ వెంటనే బయటికొస్తూ కన్పించింది. బహుశా విమానాన్ని పైకి తీసుకెళ్లేందుకు అవసరమైన థ్రస్ట్ లభించడం లేదని అర్థమై ఎమర్జెన్సీ లాండింగ్‌కు వీలుగా పైలట్ ఉద్దేశపూర్వకంగానే అలా చేసి ఉండొచ్చని భావిస్తున్నారు. మొత్తం ఉదంతంలో ఏదో ఒక దశలో పైలట్ లోపం కచ్చితంగా ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇలాంటి లోపాలను సునాయాసంగా అధిగమించే అత్యాధునిక సాంకేతికత 787 సొంతం. ఇక్కడే పైలట్ మానవ తప్పిదం చోటుచేసుకుని ఉంటుందంటున్నారు.

#### విద్రోహ కోణంకంగానే వి

ఉగ్రవాదులో, దేశ వ్యతిరేక శక్తులో ఉద్దేశపూర్వమానాన్ని కూల్చేయడం. కానీ ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న సమాచారం,సాక్ష్యాలను బట్టి ఇందుకు అవకాశాలు తక్కువే.

# ఇజ్రాయెల్ బాధ్యతారాహిత్యం



గాజాలో నరమేధం కొనసాగిస్తూనే పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ మరో కుంపటి రాజేసింది. ఎలాంటి కవ్వింపూ లేకుండానే శుక్రవారం ఇరాన్‌పై దాడులకు దిగి రాజధాని తెహ్రాన్‌తో సహా అనేకచోట్ల బాంబుల వర్షం కురిపించింది. 200 యుద్ధ విమానాలు ఏకబిగిన సాగించిన ఈ దాడుల్లో ఇరాన్ సైన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న సైనిక దళాల చీఫ్, ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్, ఇరాన్ ఎమర్జెన్సీ కమాండ్ చీఫ్‌ల ప్రాణాలు తీయటంతో పాటు అణు కార్యక్రమంలో చురుగ్గా ఉంటున్న ఆరుగురు శాస్త్రవేత్తలను హతమార్చింది. ఇరాన్ అణు స్థావరాలను కూడా లక్ష్యం చేసుకున్నట్టు సమాచారం. ఆ దేశంపై తమ యుద్ధం ఆగదని కూడా ఇజ్రాయెల్ ప్రకటించింది. ప్రతీకారంగా ఇరాన్ వంద డ్రోన్‌లతో సాగించిన దాడి పెద్దగా ఫలించిన వైనం కనబడట్లేదు. అమె రికా అధ్యక్ష ఎన్నికలప్పుడూ, అధికారం స్వీకరించాకా ట్రంప్ ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి పదేపదే ప్రకటనలు చేశారు. కానీ ఇజ్రాయెల్ దుందుడుకు చర్య చూస్తుంటే ఆ ప్రకటనల్లోని నిజా యతీ ప్రశ్నార్థకమైంది. ఎందుకంటే అమెరికా లోపాయకారీ అనుమతి లేకుండా ఆ దేశం ఇలాంటి దాడులకు తెగించే అవకాశం లేదు. తాజా దాడుల్ని ఖండించకపోగా ఒప్పందం కోసం వస్తున్న అవకాశాలను ఇరాన్ కాలదన్నుకుంటున్నదని, ఇదే కొనసాగితే పరిస్థితి విషమం కావొచ్చని శుక్ర వారం ఆ దేశాన్ని ట్రంప్ హెచ్చరించిన తీరు దిగ్భ్రాంతి కలిగిస్తుంది. నిజాయతీ ఉంటే అణు ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగా ఈ దాడులేమిటని ఇజ్రాయెల్‌ను నిలదీసి ఉండాలి. చర్చలే అణు ఒప్పందానికి సంబంధించినవైనప్పుడు ఇరాన్ అణు శాస్త్రవేత్తల్ని హత్య చేయటం నేరపూరితమని చెప్పివుండాలి. ఆ పని చేయకపోగా ఇజ్రాయెల్ దాడుల్లో తమ ప్రమేయం లేదని, కనుక పశ్చిమాసియాలోని అమెరికన్ స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగొద్దని ఇరాన్‌ను హెచ్చరించింది. ఇరాన్‌తో అణు ఒప్పందం గురించి తన దూతల ద్వారా చర్చలు మొదలెట్టాక వాటిని భగ్నం చేసే చర్యకు పాల్పడవద్దని ఆ మధ్య ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు. అయితే అమెరికా విధిస్తున్న షరతులు తమకు సమ్మతం కాదని మూడు రోజుల క్రితం ఇరాన్ ప్రకటించాక పరిస్థితి మారింది. వాస్తవానికి వచ్చే ఆదివారం అమెరికా-ఇరాన్‌ల మధ్య మరో దఫా చర్చలు జరగాల్సి ఉంది. తాజా దాడుల తర్వాత వాటిని నిలిపివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అణుబాంబు వైపుగా అడుగులేస్తున్నదని ఇరాన్‌పై ఆరోపణలు చేసేవారు ఏ కవ్వింపూ లేకుండానే ఇజ్రాయెల్ దాడులు చేయటాన్ని ఏ రకంగా సమర్థిస్తారు? ఈ దాడులకు 24 గంటల ముందు పశ్చిమాసియా దేశాల్లోని తమ సైనికాధికారుల కుటుంబాలు వెనక్కి వచ్చేయాలంటూ పిలుపునివ్వటం, ఇరాక్ నుంచి దౌత్య వేత్తల్ని కూడా వెనుదిరగమని అమెరికా చెప్పటం గమనార్హం. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌కు విమానాలూ, క్షిపణులూ, ఇతర ఆయుధాలు పంపిస్తూ తాజా దాడులకు అమెరికాయే పూర్వరంగాన్ని సిద్ధం చేసిందా అనే అనుమానం కలుగుతోంది. అసలే ప్రపంచం పలు సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతోంది. కరోనా మహమ్మారి కాటేయటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ తీవ్రంగా దెబ్బతిని ఉన్నాయి. అయిదేళ్లు కావస్తున్నా ఏ దేశమూ పూర్తిగా కోలుకున్న దాఖలా కనబడటం లేదు. అంతక్రితమే 1991లో కువైట్‌పై ఇరాక్ సాగించిన యుద్ధం మొదలుకొని ఇరాన్, సౌదీ అరేబియాల మధ్య టర్కీ, సిరియాల మధ్య తీవ్ర ఘర్షణలు సాగాయి. ఉగ్రవాదాన్ని అంతమొందించే పేరిట ఇరాక్‌పై అమెరికా, పాశ్చాత్య దేశాలు కొనసాగించిన యుద్ధం, లిబియాలో కల్లోలం సృష్టించి గడాఫీని అంతం చేయటం వంటి పరిణామాల నుంచి పశ్చిమాసియా ఇంకా కోలుకోలేదు. అక్కడ చాలా దేశాల్లో సాయుధ ముఠాలు పరస్పరం తలపడు తున్నాయి. ఇజ్రాయెల్-పాలస్తీనా వైరం సరేసరి. ఉక్రెయిన్‌తో యుద్ధానికి దిగిన రష్యా బయట కొచ్చే మార్గం తెలియక కొట్టుమిట్టాడుతోంది. దాన్నుంచి సాయం అందే దారులు మూసుకుపోవటంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మిలిటెంట్ల దాడుల తర్వాత దేశం విడిచి పరార య్యారు. ఇప్పుడక్కడ అమెరికా మద్దతుతో ఒకప్పటి అంతర్జాతీయ ఉగ్రవాది మహమ్మద్ అల్- షారా దేశాధ్యక్షుడయ్యాడు. సరిగ్గా నెలరోజుల క్రితం గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) సదస్సుకెళ్లిన ట్రంప్ ఆయనపై పొగడ్తల వర్షం కురిపించారు. ఇలా పశ్చిమాసియా రకరకాల క్లేశాలతో ఇప్పటికీ నెత్తురోడుతూ ఉండగా దాన్ని మరింత ఊబిలోకి నెట్టేలా తాజా పరిణామాలున్నాయి. ఇరాన్‌పై దాడి జరిగితే తాము మౌనంగా ఉండబోమని ఆ మధ్య రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు. అదే జరిగితే ఇజ్రాయెల్ తరఫున అమెరికా నేరుగా రంగంలోకి దిగుతుంది. సారాంశంలో ఇజ్రాయెల్ దుందుడుకు చేష్టలు, అమెరికా గుడ్లప్పగించి చూడటం ఒక్క పశ్చిమాసియాను మాత్రమే కాదు... ప్రపంచాన్నే యుద్ధం అంచుల్లోకి నెడుతున్నాయి. తాను అధికారంలోకొచ్చాక ఇరాన్‌తో 46 ఏళ్లుగా కొనసాగుతున్న వైరానికి స్వస్తి పలుకుతానని, ప్రపంచంలో ఏ మూలనా అమెరికా సైన్యం ఉండాల్సిన అవసరం లేకుండా చేస్తానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలు ట్రంప్ మరిచారా? ఈ యుద్ధం కొనసాగితే తక్షణం హోర్మూజ్ జలసంధి మూతబడి ప్రపంచ దేశాలకు పోయే 25 శాతం ముడిచమురు, సహజ వాయు రవాణా నిలిచిపోతుంది. పర్యవసానంగా అంతంతమాత్రంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలుమరింత కుంగుతాయి. ఇక అమెరికా, రష్యా, చైనాలు నేరుగా దిగితే జరిగే పరిణామాలు ఊహకందని ఉత్పాతాన్ని సృష్టిస్తాయి. అగ్రరాజ్యాలు... ముఖ్యంగా అమెరికా తమ మూర?త్వాన్ని విడనాడి ఇజ్రాయెల్‌ను దారికి తేవాలి. లేనట్టయితే భవిష్యత్తరాలు క్షమించవు.

# వారిని క్లీన్ బౌల్డ్ చేయండి



ఐపీఎల్ సీజన్ ముగిసినా క్రికెట్ భాషే తేలిగ్గా అర్థమౌతుందనే ఈ 'క్లీన్ బౌల్డ్' అనే మాట వాడటం. ఇంతకీ విషయమేమిటంటే.. "కేసీఆర్ ఒక చరిత్ర! ఆయన్నంటే తెలంగాణను అన్నట్టే! ప్రపంచాద్భుతాన్ని, అన్నీ తానై సృష్టిస్తే దాన్లో ఒక్క పిల్లర్ కుంగితే ఇంత హంగామా చేస్తారా!" అంటాడు పుత్రరత్నం! "రేవంత్‌పై కేటీఆర్ అవాకులూ, చెవాకులూ పేలితే చెమ్డాలు వలుస్తా"మంటాడు మాజీ విద్యార్థి నాయకుడైన ఒక శాసనసభ్యుడు. ఈ రెండు పిల్లుల తగాదాలో తెలంగాణ రొట్టె ముక్క తన నోట్లో పడొచ్చన్న ఆశతో "కాళేశ్వరంపై ఇంతలొల్లి ఎందుకు? సీబీఐకిచ్చేయమనండి, ఒక పనైపోతుంది" అంటూ "ఆయన్ని చూశారు, ఈయన్ని చూస్తున్నారు. ఈసారి మాకొక ఛాన్సిచ్చి చూడండి! డబల్ ఇంజన్ ధమాకా ఎలా ఉంటుందో చూపిస్తాం" అంటాడు ఓ కాషాయనేత. ఈ మూడు స్తంభాలాటలో అధికారమే నాలుగో స్తంభం. వచ్చినదాన్ని నిలబెట్టుకోవడానికి ఒకరి తాపత్రయం. పోయినదాన్ని పారేసుకున్న చోటే వెతుక్కోవడానికి మరొకరి ఆరాటం. నయానో, భయానో కొందరినైనా లొంగదీసుకుని అధికారాన్ని లాక్కోవడానికి ఇంకొకరి ప్రయత్నం. ఈ మధ్యలో 'మిస్' అవుతున్నది ప్రజలు, ప్రజాసమస్యలు. నీరు పల్లమెరుగుననే విషయం చిన్న పిల్లోడికి సైతం తెలుసు. దేశంలో అమలు జరిగే విధానాలు మాత్రం కేంద్ర ప్రభుత్వం నుండి కిందికి పాకుతాయనే విషయం విడమరిచి చెప్తేనే జనానికి అర్థమవుతుంది. ప్రభుత్వరంగాన్ని మూసేయడం (హెచ్‌ఎంటి, హెచ్‌ఇసి, ఐడీపీఎల్‌లాగా) ప్రయివేటీకరించడం (బాల్కో, హిందుస్థాన్ జింక్ లాగా) ఉధృతంగా సాగుతున్నాయి బీజేపీ హయాంలో. విద్యుత్, రవాణా, విద్య, వైద్యం వంటి సేవా రంగాలన్నీ ప్రయివేటు వారి చేతిలో పెట్టేందుకు ప్రతి బడ్జెట్‌ను సాధనం చేసుకుంటోంది కేంద్ర సర్కార్. ఉదాహరణకు రైల్వేపై ఒకేసారి ప్రయి'వేటు'వేయకుండా స్టేషన్లను, సిగలింగ్ వ్యవస్థను, ట్రాక్ మెయిన్టెనెన్సును, రోలింగ్ స్టాక్ (ఇంజన్లు, బోగీల) తయారీ, మెయిన్టెనెన్సును, చివరికి రైల్వే పోలీసుల (ఆర్‌పీఎఫ్)ను సైతం ప్రయివేటుకివ్వడం నేడు చూస్తున్నాం. యాక్సిడెంట్లు జరిగినపుడు మంత్రుల మొసలి కన్నీరు, అధికారగణం ఎవరో ఒకర్ని బలిపశువుల్ని చేయడం తప్ప మరేముంది. మొన్నటికి మొన్న జరిగిన ఎయిరిండియా ప్రమాదంలో ఓవర్‌లోడ్ (లగేజ్) చేయడం కూడా ఒక కారణంగా బయటికొస్తోంది. 250 మంది ప్రాణాలు పోయిన తర్వాత ఏం గుణపాఠాలు తీస్తే ఏం ప్రయోజనం? ఈ విధానాల ప్రభావం అన్ని రాష్ట్రాల్లో కనపడుతోంది. కాంగ్రెస్ పాలనలో ఉపాధి శూన్యమన్నారు మోడీ. మేకిన్ ఇండియా, స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియాలు దేశంలో ఉపాధిని పెంచలేదు. దాంతో మోడీ తెగించి పకోడీలు చేసుకోవడం కూడా ఉపాధే కదా అంటూ దావోస్‌లో చెప్పారు. మేక్ ఇన్ ఇండియా నినాదం కంటే ముందు నర్మదా తీరంలో పెట్టిన సర్దార్ పటేల్ విగ్రహంగాని, ఆ తర్వాత తయారైన మన షాద్‌నగర్‌లోని రామానుజాచార్యుల విగ్రహంగాని చైనాలోనే రూపొందాయి. మరి ఇండియాలో ఉద్యోగాలెలా వస్తాయి మోడీజీ? గత 50 ఏండ్లలో లేనంత నిరుద్యోగం నేడుందని ప్రభుత్వ గణాంకాలే చెప్తున్నాయి. అతి పెద్ద ఉపాధి క్షేత్రమైన వ్యవసాయం, దాని తర్వాతి స్థానంలో ఉన్న ఎంఎస్‌ఎంఈలు నేడు కుదేలైనాయి. వ్యవసాయ జీడీపీ తగ్గడమే కాదు 2011 జనాభా లెక్కల ప్రకారం వ్యవసాయంపై ఆధారపడిన జనాభా 54.6శాతం నుండి తాజాగా 46.1శాతంకు చేరింది. దేశంలో ఆహార భద్రతను ఫణంగా పెట్టి ఇథనాల్ తయారీ కోసం మోడీ సర్కార్ చట్టాలన్నింటినీ చుట్టేసి అనుమతులిస్తున్న తీరు ఆశ్చర్యమే కదా మరి! కనీసం గ్రామ సభ ఆమోదముండాలన్న రూల్‌ను కూడా మడిచి గూట్లో పెట్టారు. అనేక సరుకులపై జీఎస్టీ తగ్గించాలని చివరికి రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అడుగుతున్నా తల అడ్డంగా తిప్పుతున్న మోడీ సర్కార్ ఇథనాల్‌పై జీఎస్టీ 18 నుండి 5 శాతానికి తగ్గించడం వెనకెవరున్నారు? 2025 నాటికి ప్రతి లీటర్ పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ ఉండాలన్న రూల్‌గానీ, ఆహారధాన్యాలతో ఇథనాల తయారీగానీ దేశంలో ఆహార భద్రత ప్రమాదంలో పడటానికి కారణం కాదా!? బీఆర్ఎస్ ఒక ప్రాంతీయ పార్టీ కాబట్టి 2018 వరకు బీజేపీతో అంటకాగిందంటే అర్థం చేసుకోవచ్చు. కాని దేశంలో కాంగ్రెస్, బీజేపీతో ఢ అంటే ఢ అంటున్నట్టు చెప్పుకుంటున్న వారు కూడా అలాగే చేయదలచుకున్నారా? మొదట మోడీని 'పెద్దన్నా' అని సంబోధించడం, నేడు బండారు దత్తాత్రేయని 'అజాత శత్రువ'ంటూ కితాబివ్వడమే కాదు.. తాను 'బీజేపీ స్కూల్లో చదువుకున్నానని, టీడీపీ కాలేజీలో ప్యాసై, రాహుల్‌గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా'నని మన ప్రభుత్వ పెద్దలు చెప్పుకోవటం ద్వారా కనీసం కాంగ్రెస్ కార్యకర్తలకు ఏమి సందేశం పంపదల్చుకున్నారు? పీవీ నర్సింహారావును మోడీ, కేసీఆర్ ఇద్దరూ ఆకాశానికెత్తడం దేనికి సూచన? వీరికి ఆ వ్యక్తులకంటే వారి విధానాలే ముఖ్యం అది చెప్పకుండా వ్యక్తుల చుట్టూ రాజకీయాల్ని తిప్పుతూ సంసారం నెట్టుకొస్తున్నారు. ఇటువంటి విధానాలు అవలంభించే వారిని క్లీన్‌బౌల్డ్ చేసి, ప్రజా సమస్యల్ని ప్రధాన ఎజెండాగా చెయ్యాలి.

